తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :260 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 03 శుక్రవారం జనవరి 2025 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690

# 14 నుంచే రైతుభరోసా పంపిణీ

● రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన ● అసలుసిసలు సాగుదారులకే సాయం ● కేబినేట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ



**హైదరాబాద్,జనవరి2తెలుగు వెలుగు:**

రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో

వివరాలు 2లో



## తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

దీప్తి జివాంజికి సిఎం రేవంత్ అభినందనలు

**హైదరాబాద్,జనవరి2తెలుగు వెలుగు:**

తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన సందర్భంగా దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శభాకాంక్షలు తెలిపారు. పారాలింపిక్స్‌లో భారత్ తరఫున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.

వివరాలు 2లో

## అందుకే ఆ దేవుడ్ని ప్రార్థించా : అజిత్ పవర్ తల్లి

**ముంబై,జనవరి 2 తెలుగు వెలుగు:**



మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ తల్లి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్, తన కుమారుడు మళ్లీ కలవాలని దేవుడ్ని ప్రార్థించినట్లు తెలిపారు. తన ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు.

వివరాలు 2లో

## రైతు భరోసాపై షరతులా..?

సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్

**హైదరాబాద్, జనవరి 2 తెలుగు వెలుగు:**



రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషతరుగా రైతులందరికీ రైతు భరోసా

వివరాలు 2లో

## జడ్జిల నియామకాలను వెంటనే చేపట్టండి

వినోద్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 2 తెలుగు వెలుగు:**




తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో జడ్జిల నియామకానికి చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.

వివరాలు 2లో



## మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ ముస్తాబు

**న్యూఢిల్లీ, జనవరి 2 తెలుగు వెలుగు:**

జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది.

వివరాలు 2లో

## బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో అవకతవకలు

ప్రశాంత్ కిశోర్ ఆమరణ నిరాహార దీక్ష

**పట్నా,జనవరి2తెలుగు వెలుగు:**



ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఇటీవల బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు వారాలుగా బీపీఎస్సీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు చేపడుతున్నా, ప్రభుత్వంలో ఎలాంటి కదలిక రాలేదంటూ గాంధీ మైదానంలో ఆయన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

వివరాలు 2లో

## అసదుద్దీన్ పిటిషన్ విచారణకు సుప్రీం ఒకే

**న్యూఢిల్లీ,జనవరి 2 తెలుగు వెలుగు:**



1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు ఇవాళ అంగీకారం తెలిపింది. 1947, ఆగస్టు 15వ తేదీ నాడు మతపరమైన స్థలాల అంశంలో ఎటువంటి చట్టం అమలులో ఉందో, అదే తరహా విధానాన్ని మెయిన్‌టేన్ చేయాలని ఆ పిటీషన్‌లో కోరారు. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం

వివరాలు 2లో

## బిసిల పేరుతో కవిత రాజకీయ డ్రామా

ముందు బిసికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్

**హైదరాబాద్,జనవరి2తెలుగు వెలుగు:**



కవిత రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కి.. ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించిన్నట్లుగా ఉందని విమర్శించారు.

వివరాలు 2లో

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## అన్నదాతలను వంచిస్తున్న ప్రభుత్వాలు !

వ్యవసాయ సంక్షోభాన్ని అధ్యయనం చేసి, అన్నదాతలను గట్టెక్కించే ప్రయత్నాలు ఏవీ ముందుకు రావడం లేదు. హామీలన్నీ అటకెక్కుతున్నాయి. ఎన్నికల ముందు అన్ని పార్టీలు అన్నదాతల గురించి, వారి సమస్యల గురించి చర్చిస్తారు. అందమైన అబద్ధాలను ఇంపుగా చెబుతారు. గద్దెనెక్కాక యధావిధిగా మర్చిపోతున్నారు. అందుకే దేశంలో వ్యవసాయరంగం లాభసాటిగా లేకుండా పోతోంది. రైతులకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. మద్దతు ధరల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. దగాపడుతున్న అన్నదాతను ఆదుకునే ప్రయత్నాలు కేవలం కంటితుడుపు చర్యగానే ఉన్నాయి. సకాలంలో ఎరువుల అందవు. విత్తనాల కొరత యధావిధిగా ఉండనే ఉంటుంది. ఎరువులు, నకిలీ విత్తనాలు, మార్కెట్లో మోసాలను తట్టుకుని మనకు అన్నం పెడుతున్న రైతన్న విషయంలో ఏ ప్రభుత్వం అయినా న్యాయం చేయడం లేదు. నిలదీస్తే వారిని నిలువరిస్తున్నారు. దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. నివేదికలకెక్కని చావులను కూడా పరిగణన లోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలకు పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా. వ్యవసాం ఒక ప్రధాన జీవన రంగంగా సాగుతున్న దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా ఎరువుల ధరలను పెంచి, సహకార వ్యవస్థలను, మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లకు గురి చేస్తోంది. కేంద్రంలోని బిజెపి తాను అమలు చేస్తామని అనేకసార్లు వల్లించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి తదితర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేంద్రప్రభుత్వ పెద్దల్లో కనీస చలనం లేకపోవటం శోచనీయం. ఎండనక వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధర పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలూ కన్నీళ్లే దిగుబడులుగా వ్యవసాయాన్ని వ్యయభరితంగా మార్చేశాయి. ఈ దుర్భర స్థితి నుంచి రైతును రక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కష్టాలను మరింత పెంచుతు న్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం పాలకులకు పరిపాటిగా మారింది. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు ఊదరగొట్టే ప్రభుత్వాలు ఆ వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తున్నాయి. చేసిన శ్రమకు, ఉత్పత్తికి కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ, ఈ సాధారణ న్యాయం దశాబ్దాల తరబడి రైతులకు అందటం లేదు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానే ఉంది. వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయటపడటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. పంటలకు మద్దతు ధరను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నాయి. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టింది. వాటిని వెనక్కి తీసుకోవాలని లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది. అలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల నివేదిక కూడా దీనినే స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పిఎం కిసాన్ నిధుల రెట్టింపు, బ్జడెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు చేసింది. మోడీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు ఇప్పటికే చాలా మేళ్లు చేసివుంటే- కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బిజెపి ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి.భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి. రైతు నిశ్చింతగా ఉండటానికి, వ్యవసాయ రంగం నిలబడటానికి ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి. వీటి విషయంలో ఖచ్చితమైన నిబంధనలు రావాలి. అప్పనంగా రైతుల న ఉంచి భూములను లాక్కోవడం, వారికి అరకొరగా విదిల్చడం చేస్తున్నారు. మద్దతు ధరలు, ఎరువుల విధానం, మార్కెట్ల బలోపేతం వంటివన్నీ సక్రమంగా జరగాలి. భూములను అప్పనంగా గుంజుకునే విధానం పోవాలి. లాఠీఛార్జీలు చేయడం, వారిని రోడ్డెక్కించే బరితెగింపు పనులు ఇకముందు సాగకుండా చూడాలి. పారిశ్రామిక వేత్తలకు భూములు కావాలంటే బహిరంగ వేలంలో కొనుగోలు చేసుకునేలా కఠిన చట్టాలు తీసుకుని రావాలి. ఇలా చేస్తే తప్ప అన్నదాత మనుగడ సాగదు.

## మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ ముస్తాబు

మొదటి పేజీ తరువాయి

మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ కుంభమేళాకు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరిచేం అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

## బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో అవకతవకలు

మొదటి పేజీ తరువాయి

ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేసి.. మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షలో అవకతవకలకు కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆందోళనకారుల బృందం సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అమృత్‌లాల్ మీనాను కలిసిన తర్వాత కిశోర్ మీడియాతో మాట్లాడుతూ.. 48 గంటల్లోగా బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేదంటే దీక్షకు దిగుతానని అన్నారు. ఆ సమయం ముగిసినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో ఆయన ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. పరీక్షను రద్దు చేసే ప్రసక్తే లేదని అధికారులు తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఉద్యోగార్థులు తమ ఆందోళనల్ని ఉధృతం చేయగా.. ప్రశాంత్ కిశోర్ వాళ్లకు మద్దతుగా నిలిచారు.

## అసదుద్దీన్ పిటిషన్ విచారణకు సుప్రీం ఒకే

మొదటి పేజీ తరువాయి

ఈ కేసులో విచారణ చేపట్టింది. ప్రార్థనా స్థలాలకు చెందిన కేసులతో లింకున్న వాటికి అసద్ పిటీషన్‌ను జోడించాలని సుప్రీం ఆదేశించింది. ఫిబ్రవరి 17వ తేదీ ఆ పిటీషన్‌పై విచారణ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ అసదుద్దీన్ తరపున అడ్వకేట్ నిజాం పాషా వాదించారు.

## బిసిల పేరుతో కవిత రాజకీయ డ్రామా

మొదటి పేజీ తరువాయి

బీసీ ధర్నా చేయాలని నిర్ణయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బీసీలకు బీఆర్ఎస్ పాలనలో చేసిన అన్యాయాలపై సమాధానం చెప్పిన తర్వాత, ధర్నా చేయాలన్నారు. ఈ మేరకు పలు ప్రశ్నలతో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కవిత బీసీల పేరిట కపట నాటకం మొదలు పెట్టారని విమర్శించారు. పదేండ్లు బీసీలను పట్టించుకోకుండా.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని ÷ర్?అయ్యాడు. 'బీసీలకు అన్యాయం చేసి గొంతు కోసింది బీఆర్ఎస్ పార్టీ. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న కవిత దాన్ని పోగొట్టుకోవడానికి బీసీ డ్రామా చేస్తుంది. ఫస్ట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతకు అవకాశం ఇవ్వండి.. తర్వాత ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నాకు పీసీసీ చీఫ్?గా పదవి ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నం. వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరం. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై కవిత బహిరంగ చర్చకు సిద్ధమా' అని పీసీసీ చీఫ్ సవాల్ చేశారు.

## రైతు భరోసాపై షరతులా..?

మొదటి పేజీ తరువాయి

నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి%ౖ% ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా నడవాలని సూచించారు. కేసీఆర్, తాము అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందుకే ఆ దేవుడ్ని ప్రార్థించా :

మొదటి పేజీ తరువాయి

కొత్త ఏడాది తొలి రోజైన బుధవారం అజిత్ పవార్ తల్లి ఆశా-తాయ్ పవార్, పంఢర్‌పూర్‌లోని ప్రసిద్ధ విఠల్, రుక్మిణీ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తన కుమారుడు, విడిపోయిన శరద్ పవార్ మధ్య మళ్లీ సయోధ్య కుదరాలని విఠల్ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. 'పవార్ కుటుంబంలో ఉన్న మనస్తాపాలన్నీ తొలగిపోవాలని నేను ప్రార్థించా. అజిత్, శరద్ పవార్ మళ్లీ కలవాలని నేను ప్రార్థించా. నా ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నా' అని అన్నారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన తర్వాత అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, ప్రత్యర్థి శరద్ పవార్ వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శరద్ పవార్‌తో తన కుమారుడు మళ్లీ కలవాలని అజిత్ పవార్ తల్లి ఆశా-తాయ్ పవార్ బహిరంగంగా ప్రస్తావించడం ప్రాధాన్యత సంతరించుకున్నది. ఎన్సీపీలో కీలక నేత ప్రఫుల్ పటేల్ కూడా దీనిపై స్పందించారు. 'శరద్ పవార్ మాకు దేవుడు లాంటివారు. పవార్ కుటుంబం ఏకమైతే నేను చాలా సంతోషిస్తా' అని మీడియాతో అన్నారు.

## 14నుంచే రైతుభరోసా పంపిణీ

దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## జడ్జిల నియామకాలను వెంటనే చేపట్టండి

మొదటి పేజీ తరువాయి

సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో హైకోర్టు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపాను. 2019 డిసెంబర్ 31 నాడు తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు వచ్చింది. కేసీఆర్ హయాంలోనే మేము పార్లమెంట్‌లో ఒత్తిడి చేసిన ఫలితంగా హైకోర్టు జడ్జిల సంఖ్యను 42కు పెంచారు. తెలంగాణ హైకోర్టుకు 42 మంది జడ్జిలు ఉండాలని నిర్ణయం తీసుకున్నా.. ఎప్పుడూ 23 మందికి మించి భర్తీ చేయడం లేదు. తెలంగాణ జడ్జిల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారు ఎవ్వరూ లేరు. పూర్తి స్థాయిలో జడ్జిలను నియమిస్తే దళిత, గిరిజన వర్గాలకు కూడా న్యాయం జరుగుతుంది అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. హైకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య నానాటికి పెరిగి పోతోంది.. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటే తప్ప కేసులు తొందరగా పరిష్కారం కావు. సామాజిక న్యాయం న్యాయ వ్యవస్థలో కూడా పాటించాల్సిందే. వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ హైకోర్టులో నలుగురు జడ్జిలు ఉన్నారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు కూడా న్యాయం జరుగుతుందన్నారు వినోద్ కుమార్. శామీర్ పేటకు మెట్రో రైల్ ప్రాజెక్టు వస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజల కష్టాలు పోవాలంటే నాగపూర్ తరహాలో జేబీఎస్ నుంచి శామీర్ పేట వరకు డబుల్ డెక్ ఫ్లై ఓవర్‌ను ఏర్పాటు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

## తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

మొదటి పేజీ తరువాయి

అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దీప్తికి రూ.1 కోటి నగదు బహుమతితో పాటు గ్రూప్-2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అట్లాంటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు సైతం సీఎం రేవంత్ కంగ్రాట్స్ చెప్పారు. వీరితో పాటు 2024కు సంబంధించి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు కూడా రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## బంగారం ధర పైపైకే..

### రెండో రోజూ దూకుడే..

తెలుగు వెలుగు ప్రతినిధి




జ్యువెల్లర్లు, రిటైల్ వ్యాపారుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో దేశీయ రాజధాని ఢిల్లీలో గురువారం తులం బంగారం (99.9 శాతం స్వచ్ఛత) ధర రూ.330 వృద్ధి చెంది రూ.79,720లకు చేరుకుంది. బుధవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.79,390 వద్ద స్థిర పడింది. గురువారం కిలో వెండి ధర రూ.130 పెరిగి రూ.90,630లకు చేరుకున్నది. బుధవారం కిలో వెండి ధర రూ.90,500 పలికింది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.330 పెరిగి రూ.79,170 వద్ద నిలిచింది. బుధవారం ఇది రూ.78,840 వద్ద నిలిచింది.మరోవైపు మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో తులం బంగారం ఫిబ్రవరి డెలివరీ ధర రూ.205 పెరిగి రూ.77,098లకు చేరుకుంది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.859 వృద్ధితో రూ.88,437 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్'లో ఔన్స్ బంగారం ధర 8.50 డాలర్ల వృద్ధితో 2,649.50 డాలర్లకు పెరిగింది. సిల్వర్ కామెక్స్'లో ఔన్స్ వెండి ధర 1.62 శాతం వృద్ధితో 29.72 డాలర్ల వద్ద స్థిర పడింది.

ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్ మీద రూపాయి మారకం విలువ బలహీన పడటం వల్లే దేశీయ మార్కెట్లో బంగారం ధరలు పెరుగుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం, మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే బంగారం ధర మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. వచ్చే ఐదారు నెలల్లో ఔన్స్ బంగారం 3000 డాలర్లు.. దేశీయంగా తులం బంగారం రూ.85 వేలు, ఔన్స్ వెండి 38 డాలర్లు.. కిలో వెండి రూ.1.15 లక్షలు పలుకుతుందని ఆగుమెంట్ రీసెర్చ్ హెడ్ రెనీషా చైనానీ చెప్పారు.

# ఎమ్మెల్సీ కవిత వీటికి జవాబు చెప్పి ధర్నా చేయాలి.

## టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ బీసీలను వంచించడమే కాకుండా, వారికి న్యాయంగా అందాల్సిన నిధులను ఏ ఒక్క సంవత్సరంలో కూడా ఖర్చు చేయకుండా వారిని నిట్టనిలువునా ముంచింది.ఇప్పుడు అధికారం పోయిన తర్వాత బీసీలపై కపట ప్రేమ చూపుతూ కల్వకుంట్ల కుటుంబం వారిపై మొసలికన్నీరు కారుస్తోంది.బీసీలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదు. అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ కు బీసీలు గుర్తుకొచ్చారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసి వారి గొంతు కోసింది బీఆర్ఎస్. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న ఎమ్మెల్సీ కవిత దాన్ని పోగొట్టుకోవడంతో పాటు బీఆర్ఎస్ పార్టీలో ఆమెకు ప్రాధాన్యత తగ్గడంతో ఎటూ పాలుపోని ఆమె రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం ఇప్పుడు బీసీల పేరిట కపట నాటకం మొదలుపెట్టారు.అందులో భాగంగానే ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ధర్నా కార్యక్రమం. విజ్ఞులైన బీసీలు ఈ కుట్రలను గమనించి బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుతున్నాం.కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నన్ను తెలంగాణ అధ్యక్షులుగా నియమించడమే. అంతేకాక రాష్ట్ర క్యాబినెట్లో బీసీలకు అధిక ప్రాధాన్యతిచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదే..మీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతను ఏర్పాటు చేయడం సాధ్యపడుతుందా..? గత మీ ప్రభుత్వ హయాంలో మంత్రులుగా బీసీలకు ఎంత ప్రాధాన్యతిచ్చారో బహిరంగ రహస్యమే.మీ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కిన మీరు ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది. బీసీల పేరుతో ధర్నా చేయాలని నిర్ణయించిన మీకు టీపీసీసీ అధ్యక్షులుగా నేను కొన్ని ప్రశ్నలను సంధిస్తున్నాను. మీరు వీటికి సరైన సమాధానం చెబుతారని ఆశిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుతమున్న రిజర్వేషన్లను 23 శాతం నుండి 42 శాతానికి పెంచడం కోసం చర్యలు తీసుకొని, అందులో భాగంగా సమగ్ర కుటుంబ సర్వే చేపడుతున్నందుకు మీరు ధర్నా చేస్తున్నారా..బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ద్వారా పంచాయతీలు, మున్సిపాల్టీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు ప్రాతినిధ్యం లభించే అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టినందుకు ధర్నా చేస్తున్నారా.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు చర్యలు చేపడుతున్నందుకు ధర్నా చేస్తున్నారా.స్థానిక సంస్థల్లో బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ధారించడానికి గాను ప్రజా ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో కమిటీని నియమించినందుకు ధర్నా చేస్తున్నారా.జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరిగేందుకు రాష్ట్రంలో కులగణన చేపట్టినందుకు ధర్నా చేస్తున్నారా.గత బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమ బడ్జెట్ను 2971.32 కోట్ల రూపాయలకు పెంచినందుకు ధర్నా చేస్తున్నారా..



కాంగ్రెస్ ప్రభుత్వం గీతన్నల ఆవేదనను గుర్తించి తాడి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధర్నా చేస్తున్నారా.గీతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కార్మక్రమాన్ని ప్రారంభించినందుకు ధర్నా చేస్తున్నారా.బీసీ సామాజిక వర్గానికి సంబంధించి 10 సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసినందుకు ధర్నా చేస్తున్నారా..ఎమ్బీసీ కార్పొరేషన్కు రూ.400 కోట్లు కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా.మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల్లోని వివిధ విభాగాల్లో 5136 మంది ఉద్యోగులను నూతనంగా నియమించినందుకు ధర్నా చేస్తున్నారా.బీసీ హాస్టళ్లకు పక్కా భవనాల నిర్మాణాల్లో భాగంగా ఇప్పటికే 20 నిర్మాణాలకు కోసం 100 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా.గురుకులాల్లో డైట్ కాస్మోటిక్ చార్జీలు 40 శాతానికి పెంచినందుకు ధర్నా చేస్తున్నారా..28 యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ స్కూల్స్ నూతనంగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నందుకు ధర్నా చేస్తున్నారా.బీసీ కార్పొరేషన్ కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 73 కోట్ల రూపాయలను కేటాయించినందుకు ధర్నా చేస్తున్నారా.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో, వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరం.బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని నేను కవితను బీఆర్ ఎస్ నేతలను సవాలు చేస్తున్నాను.

# రాజేశ్వరి వృద్ధాశ్రమం పేరుతో భూభాగోతం...

## నాలా సమాధుల స్థలాన్ని సైతం ఆక్రమించి రాత్రికి రాత్రి షెడ్ల నిర్మాణం...

## ఆల్విన్ కాలనీలో రెచ్చిపోతున్న లేడీ డాన్...

తెలుగు వెలుగు ప్రతినిధి, కూకట్పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్లో ఓ లేడీ డాన్ వృద్ధాశ్రమం పేరుతో ప్రభుత్వ స్థలాన్ని యదేచ్చగా ఆక్రమిస్తూ అధికారులకు సవాల్ విసిరితోంది. నాలాతోపాటు సమాధుల స్థలాన్ని సైతం వదలకుండా పూర్తిస్థాయిలో ఆక్రమించి రాత్రి రాత్రికి అక్రమ షెడ్లను నిర్మించడం విస్మాయని కలిగిస్తుంది. గతంలో ఇక్కడ జరుగుతున్న ఆక్రమణలపై పలువురు ఫిర్యాదు చేయగా జగద్గిరిగుట్ట పోలీసులు సదరులు లేడీ డాన్ పై కేసు నమోదు చేశారు. కొన్నది కొంతైతే ఆక్రమించింది మూడింతలు అన్న చందంగా వృద్ధుల ఆశ్రమం ముసుగులో అక్రమ నిర్మాణాలకు తెరలేపుతోంది. కూకట్ పల్లి మండలం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీ లో రాజేశ్వరి వృద్ధ ఆశ్రమం పేరిట 250 చదరపు గజాల స్థలాన్ని కొనుగోలు చేసింది. ఈ స్థలాన్ని అడ్డం పెట్టుకొని ఏకంగా మరో వెయ్యి చదరపు గజాల స్థలాన్ని పెద్ద బందం నాలా పూడ్చి సమాధులను సైతం లెక్క చేయకూండా ఎలాంటి అణవాలు కనిపించకుండా రాత్రి కి రాత్రి రేకుల షేడ్డు తో నిర్మాణం చేసి ఆశ్రమం ముసుగులో వ్యాపారం



h) Address House No Area/Mandal Kukatpally Street/Village
City/District MEDCHAL MALKAJGIRI State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Ajay
b) Father's /Husband's Name
c) Occupation d) Caste e) Gender Male
f) Age Nationality India
g) Address
House No Street/Village Area/Mandal
City/District State PIN
h) Phone(Off) Phone(Resi) Cell No 8179674466

చేస్తోంది. అ రేకుల షెడ్డు లో వృద్ధులైన కొందరిని ఉంచి వారి కుటుంబ సభ్యుల నుంచి నెల నెల రూ12,000 వేల నుంచి 20,000 వేల రూపాయల వరకు వసూల్ చేస్తున్నట్లు తెలిసింది. ఇక్కడ జరుగుతున్న భూభాగోతం పై స్థానికులు నాలాను పూడ్చి నాలా దారి మల్లించడం పై కూకట్ పల్లి మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్ కి పిర్యాదు చేస్తే ఇట్టి స్థలం పై విచారణ చేసి రాజేశ్వరి వృద్ధ ఆశ్రమం నిర్వాహకులపై, అజయ్ అనే వారిపై కూకట్ పల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు ఇరిగేషన్ శాఖ కూకట్ పల్లి అసిస్టెంట్ ఇంజనీర్ కలిసి జగద్దీరిగుట్ట పోలీస్ స్టేషన్ లో ఎఫ్ ఐ ఆర్ (1033/2023)చేయించారు. రాజేశ్వరి ఆశ్రమం పేరుతో స్థలం కొన్నాను అనేది కేవలం 120 చ,, గజాలు మాత్రమే ప్రక్కన ఉన్న స్థలం ఉన్న స్థలం లో మా కుటుంబ సభ్యుల





సమాధులు ఏర్పార్చుకున్నాము, మేము దైవంగా భావించే మా కుటుంబ సభ్యులు సమాధుల అణవాల్లు లేకుండా చేసి నిర్మాణం చేస్తాం మా వద్ద అన్ని సాక్ష్యాధారాలు ఉన్నాయని పేర్కొనడం విడ్డూరాన్ని కలిగిస్తుంది. అంతేకాకుండా ఇటీవల రాజేశ్వరి వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు అత్యవసర సమావేశం పేరుతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి విలేకరులతో చెప్పినవన్నీ నిరధరపు మాటలే అనడం ఎలాంటి సందేహమూ లేదు. వారి స్థలము అనడానికి ఎలాంటి ఆధారాలు వారి వద్ద లేకపోవడం విలేకరుల సమావేశం పేట్టి మరి వారి స్థలం అని ఎమైనా రుజువులు ఉన్నాయా అడగండి ఉంటే చూపించమనండి మా వద్ద అన్ని రుజువులు ఉన్నాయనీ స్థానికులు పేర్కొంటున్నారు. కాగా ఇట్టి స్థలం తమకు చెందినదంటూ గుండ్యాల నరసింహ గౌడ్ హైకోర్టును ఆశ్రయించారు. అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించి ఏడు రోజులలో ఖాళీ చేయించి సదరు యజమానికి స్థలం అప్పగించాలని కోర్టు కూకట్పల్లి కమిషనర్ కు ఆదేశాలు జారీ చేయడం కొసమెరుపు.స్థలాన్ని కాపాడాలంటూ బిజెపి నాయకుల ఫిర్యాదు...కాగా ఇక్కడి స్థలం అన్యక్రాంతం కాకుండా కాపాడాలని కోరుతూ బిజెపి నాయకులు గురువారం బాలానగర్ మండల అధికారులకు, జోనల్ కమిషన్ కు జిహెచ్ఎంసి కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.

# పద్మశాలి సంగం నూతన సంవత్సరం క్యాలెండర్ ని ఆవిష్కరించిన

## పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్.

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి

రాష్ట్రంలో ఉన్న పద్మశాలిల ఐక్యతకు మనమంతా మరింత కృషి చేయాలని పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ అన్నారు. మండలంలోని దంతాన్ పల్లి గ్రామంలో పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ పద్మశాలిల హక్కుల సాధనకు ఆహర్నిశలు పాటుపడతామన్నారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సామల వెంకటేశం, గౌరవ అధ్యక్షులు వేముల బాల్ రాజ్, జిల్లా అధ్యక్షులు మేకల జయరాములు,తదితరులు పాల్గొన్నారు.



# జనతా బిల్డింగ్స్ మెటీరియల్స్ రెండవ బ్రాంచ్ ప్రారంభం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 2 తెలుగు వెలుగు:

వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లిలో జనత బిల్డింగ్ మెటీరియల్స్ రెండవ బ్రాంచ్ ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాధా టిఎంటి నేషనల్ సేల్స్ హెడ్ సుభాష్, జనత జ్యువెలర్స్ ప్రోపరేటర్ తసవర్ అలీ, ఎండి ఖాసిం అలీ అండ్ సన్స్ లతో కలిసి రెండవ బ్రాంచ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ల్యాండ్ లార్డ్ ఎండి సాదత్ అలీ, జనతా బిల్డింగ్ మెటీరియల్స్ ప్రోపరేటర్ ఎండి అన్సర్ అలీ, వారి బంధువులు, పలువురు ప్రముఖ వ్యాపారవేత్తలు పాల్గొనడం జరిగింది.




# మాజీ మంత్రి కేటీఆర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 02

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) గారిని రాష్ట్ర బిఆర్ఎస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.




# నూతన సంవత్సరంలో అధికారులు పెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి:

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.

## ప్రభుత్వ పథకాలు పటిష్టంగా అమలు చేయాలి.

## నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి.

## రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలి.

సంగారెడ్డి, జనవరి 02:-సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

నూతన సంవత్సరం 2025 లో జిల్లా అధికారులు, ఉద్యోగులు పెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలపడానికి కలెక్టర్ వద్ద కు వచ్చిన అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. గత సంవత్సరం కంటే అధికారులు మెరుగ్గా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకి అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తెచ్చేలా అధికారులు పనిచేయాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా స్థాయి వివిధ శాఖ ల అధికారులు, ఆర్డీవోలు, తాసిల్దారులు, టి ఎన్ జి ఓ నాయకులు, తదితరులు ఉన్నారు.





# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

## శేరిలింగంపల్లి నాయకులు

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి జనవరి 2

నూతన సంవత్సరం సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి జహంగీర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నాడు నగరంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ పనిచేయాలన్నారు.స్థానికంగా పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎం బీసీ చైర్మన్ జైపాల్,నాయకులు అలీ బాబా,ఖాజా అజీమోద్దీన్,ఆయాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి పొన్నం ప్రభాకర్కు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ దొడ్ల...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, రాజు గౌడ్, రవీందర్ తదితరులు ఉన్నారు.



# జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమారకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ లో 2025 నూతన సంవత్సర సందర్భంగా కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమారు తోపాటు జన సైనికులు మరియు వీర మహిళలు కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# స్థానిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ శ్రేణుల పాదయాత్ర...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

స్థానిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాదయాత్ర నిర్వహిస్తున్నారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. మూసాపేట్ చౌరస్తా నుంచి హౌసింగ్ బోర్డ్ రోడ్డు, జేఎన్టీయూ రోడ్ లో ట్రాఫిక్ సమస్య, రోడ్ల ఆక్రమణల కారణంగా ఉదయం సాయంత్రం వేళ ట్రాఫిక్ జామ్, దోమల బెడద పై స్థానికులు పెద్ద ఎత్తున బండి రమేష్ కి ఫిర్యాదు చేశారు. అనంతరం బండి రమేష్ కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబర్స్, డెవలప్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.



# కూకట్పల్లి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయం ప్రధాన ద్వారానికి వెండి తొడుగులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కకూకట్పల్లి**

కూకటపల్లి శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శ్రీ లక్ష్మి దేవి అమ్మవారి ప్రధాన ద్వారం తలుపులకు వెండి తొడుగులను దాతలు యలమంచిలి రాధాకృష్ణ,ధూన్సీ లక్ష్మిలు గురువారం రోజు 30 కిలోల వెండి బిస్కెట్లను స్వామివారి ఆలయంలో కూకట్పల్లి ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు సమక్షంలో ఆలయ పండితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, పగుడల బాబురావు, ఆలయ అభివృద్ధి చైర్మన్ నాయినేని చిన్న తులసీరావులతో పాటు పలువురు కమిటీ సభ్యులు, ఆలయ పండితులు పాల్గొన్నారు.



## మా తండాలో మా రాజ్యం నియోజకవర్గంలోని ఒక్క తండాను కూడా

# వదులుకోమంటు నిరసన....

**కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వైఖరికి నిరసనగా**

**కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసిన పత్తి నాయక్ తండ గిరిజనులు**

**తండాల విలీనంతో గిరిజనుల రాజ్యాధికారాన్ని అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం...**

**గిరిజనుల అస్తిత్వం స్వయం పాలన తండాల ద్వారానే సాధ్యం..**

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

సేవాలాల్ సేన మరియు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా వరంగల్ జిల్లా నర్సంపేట చెన్నారావుపేట మండలంలోని పత్తి నాయక్ తండ లో 2000 మంది గ్రామస్తులతో గ్రామపంచాయతీ గా ఉన్న గ్రామ పంచాయతీని అమీనాబాద్ గ్రామపంచాయతీలో విలీనం చేసేందుకు కుట్రలు చేస్తున్న ప్రభుత్వం 31వ తేదీ డిసెంబర్ రోజున గ్రామసభ పేరుతో పత్తి నాయక్ తండాను స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తన సొంత గ్రామమైన అమీనాబాద్ గ్రామపంచాయతీ లో విలీనం చేసేందుకు, పోలీసులు మరియు కాంగ్రెస్ పార్టీ స్థానికేతర నాయకులతో స్పెషల్ ఆఫీసర్ల ద్వారా సమావేశం ఏర్పాటుచేశారు మా గ్రామ పంచాయతీ మాకే ఉండాలని గ్రామ సభను పత్తి నాయక తండా గ్రామస్తులు తిరస్కరించారుగత ప్రభుత్వం గిరిజనుల అనేక సంవత్సరాల పోరాటాలను గుర్తించి తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇవ్వడం జరిగిందిమా తండాలో మా రాజ్యం పేరుతో మా యొక్క అస్తిత్వం స్వయంపాలన కోసం ఏర్పాటు చేసిన తండా లను నేడు స్వార్థం కోసం విలీనం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నాము అనంతరం గురువారం రెండవ తేదీ జనవరి 2025 రోజున మా గ్రామ పంచాయతీని అమీనాబాద్ లో కలపకూడదని కలిపితే అనేక విధాలుగా నష్టపోతామని గ్రామస్తులు వరంగల్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు అనంతరం కలెక్టర్ కి మేమోరండం ఇవ్వడం జరిగింది. సేవాలాల్ సేన హన్మకొండ మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ మాట్లాడుతూ. గ్రామ పంచాయతీల విలీనాన్ని మానుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు ఏర్పాటు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మరియు లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు. సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాయక్, జిల్లా ఉపధ్యక్షులు మోహన్ నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వాంకుడోత్ అశోక్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు ఇస్లావత్ వీరేందర్ నాయక్, అఖిల్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జగన్ నాయక్, నర్సంపేట ఇన్చార్జి, ఓ డి ఎం ఎస్ గుగులోతు రామస్వామి నాయక్ ,నల్లబెల్లి మాజీ ఎంపీపీసారంగంపాని,నెక్కొండ మాజీ ఎంపీపీ జాటోతు రమేష్,బోడ బద్ధు నాయక్, మాజీ సర్పంచ్ జాటోతు స్వామి బోడ మురళి నాయక్.శోభన్ నాయక్ సుభాష్ నాయక్ వేపచెట్టు తండా సర్పంచ్ వెంకన్న నాయక్, జాటోతు భీమ్లా నాయక్. తదితరులు పాల్గొన్నారు.





# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత:-

**సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

సంగారెడ్డి జిల్లాకు సంబంధించిన జూనియర్ సహాయకులు ఎం.అరవింద్ కుమార్... ఆకస్మికంగా మృతి చెందారు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు %ఱ+ూా ఱ+=ూా% సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమం లో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మల్గి ప్రదీప్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్ పాల్గొన్నారు %ఱ+ూా ు+=ూా% అసోసియేషన్ కు ధన్యవాదములు తెలిపారు....



# పార్టీ పటిష్టతకు నిరంతరం పాటుపడాలి: కార్తీక్ రెడ్డి

**తెలుగు వెలుగు జనవరి 2**

పార్టీ పటిష్టతకు నిరంతరం పాటుపడాలని %దీ=ూ% పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి అన్నారు. ఈరోజు శంకర్పల్లి మున్సిపల్ నాయకులు కార్తీక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ %దీ=ూ% పార్టీ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని, కాంగ్రెస్ ప్రభుత్వానికి భయపడొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఎజాస్, అశోక్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి ఉన్నారు.



# నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు

**తెలుగు వెలుగు కూసుమంచి జనవరి 3**

జుజ్జులరావుపేట గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వెల్లంపల్లి అశోక్ గారు తల్లి వెల్లంపల్లి నాగమ్మ గారు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఈరోజు పెద్దకర్మ సందర్భంగా రాష్ట్ర నాయకులు గౌరవనీయులు తమ్మినేని వీరభద్రం గారు జిల్లా నాయకత్వం బండి రమేష్ గారు మండల కార్యవర్గ సభ్యులు అలాగే జుజ్జులరావు పేట సిపిఎం పార్టీ గ్రామ శాఖ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు



# హిరేమట్ సంస్థాన్ భాల్కి బసవలింగ పట్టా దేవరు గారి తల్లి యొక్క 31 వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నా

## శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి జనవరి 02**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని నాగూర్ (బి) గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన గురు బసవ పట్టా దేవరు హిరేమట్ సంస్థాన్ బాల్కి గారి అధ్యక్షతన హిరేమట్ సంస్థాన్ భాల్కి బసవలింగ పట్టా దేవరు గారి తల్లి యొక్క 31 వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారికి బాల్కి అప్ప గారు శాలువతో సన్మానించి ఆశీర్వదించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బసవలింగ భాల్కి మఠం వారు అనేక విధాలుగా సంఘ సేవ చేయడం జరుగుతుందని అమ్మాయిలకు ఉచిత చదువు వారికి కావలసిన వారి సంస్థానంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఈ రోజుల్లో అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండని అమ్మాయి లకు కూడా పెళ్లిచేస్తున్నారు అలా కాకుండా ప్రతి ఒక్కరు ప్రతి ఇంట్లో అమ్మాయిలను అబ్బాయితో పాటు సమానంగా చదివించాలి. అమ్మాయిలకు చిన్న చూపు చూడవద్దని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.ఇంట్లో ఒక అమ్మాయి చదువుకుంటే ఆ ఇంటికి వెలుగుని ఇస్తుంది కాబట్టి అమ్మాయిలకు డిగ్రీ వరకు పూర్తిగా చదివించాలి. ఆలా చేయడం ద్వారా బాల్య వివాహాలు తగ్గుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు సంగప్ప కూడేల్ కుటుంబ సభ్యులు,కల్యాణ్ రామ్ పాటిల్,దామ నాగన్న,పరశురాం రాథోడ్,నారాయణ జాదవ్, లక్ష్మణ్ నాయక్, కాశినాథ్ పాటిల్ చంద్రకాంత్,జాదవ్ రవీందర్, తదితరులు మరియు భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు





## కెపిహెచ్బి కాలనీ ఫోరం మాల్ జంక్షన్ వద్ద ఇతిహాస్ రెస్టారెంట్ అండ్ బంకిట్ హాల్ ప్రారంభం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

అత్యాధునిక హంగులతో తమ ఇతిహాస్ రెస్టారెంట్ అండ్ బంకిట్ హాల్ రెండవ బ్రాంచ్ ను నిర్వాహకులు నూతన శాఖను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొనడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు బండి రమేష్ కృతజ్ఞతలు తెలుపుతూ ఇతిహాస్ రెస్టారెంట్ అండ్ బంకిట్ హాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. బండి రమేష్ తో పాటు ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట శ్రీనివాస్ గౌడ్, రాజేష్ యాదవ్, సుబ్బు నాయుడు, శివా చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ గర్ల్స్ హాస్టల్ వద్ద ఉద్రిక్తత?

**హైదరాబాద్:జనవరి 02 తెలుగు వెలుగు ప్రతినిధి**

హాస్టల్ బాత్రూంలో వీడియోలు తీసారంటూ.. మేడ్చల్ లోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థినీలు ఆందోళనకు దిగారు.హాస్టల్లో పనిచేసే సిబ్బంది విద్యార్థులను అసభ్యంగా వీడియో తీశారని ఆరో పిస్తూ బుధవారం రాత్రి ఆందోళన చేపట్టారు. సిఎంఆర్ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ లో స్నానాల గదిలో వీడియోలు తీశారని ఆరోపిస్తూ....బుధవారం రాత్రి విద్యా ర్థులు ఆందోళన చేపట్టిన. విద్యార్థినీలకు విద్యార్థి సంఘాలు బాసటగా నిలిచాయి. నిందితులపై చర్యలు తీసుకుంటామని, హామీ ఇచ్చేంతవరకు ఆందో ళన విరమించేది లేదని హాస్టల్ బయట బైఠాయించారు.ఈ ఘటనపై ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, స్పందించారు. హాస్టల్ ఉద్యోగుల వద్ద స్వాధీనం చేసుకున్న11 సెల్ ఫోన్లో లో అభ్యంతకర వీడియోలు ఏమీ లేవని, స్పష్టం చేశారు. వీడియోలు రికార్డ్ చేసినట్లు కుడా ఎలాంటి ఆధారాలు లేవన్నారు. అటు కాలేజీ విద్యార్థులు ఈరోజు ఉదయం మరోసారి ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది, వీడియోలు తీసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు...



## నూతన ఫార్మేషన్ రోడ్డును శంకుస్థాపన చేసిన

### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 02**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని చాంద్ ఖాన్ పల్లి లోని హన్మారెడ్డి సమాధి వద్ద నుండి కంగ్టి రొడ్డును కలిపే బైపాస్ రోడ్డు ను శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వలన నారాయణఖేడ్ పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంది మరియు ఈ రోడ్డు నిర్మాణం వలన నారాయణఖేడ్ పట్టణంలో చాలావరకు ట్రాఫిక్ సమస్య లేకుండా మరియు ప్రయాణికులకు కూడా ఏలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఉంటాయి అని ఎమ్మెల్యే గారు అన్నారు అలాగే నారాయణఖేడ్ పట్టణంలో గత కొద్ది రోజుల క్రితమే టియుఐఫ్ డిసి ద్వారా 20 కోట్ల నిధులతో డ్రైనేజీ కాలువలు మరియు సిసి రోడ్ల నిర్మాణ కోసం శంకుస్థాపన చేసి పనులను కూడా ప్రారంభించడం జరిగిందని వారు అన్నారు మరియు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే గారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మరియు హనుమాండ్లు,రాజేష్ చౌహాన్, రామకృష్ణ,వివేకానంద,సద్దాం,సయ్యద్,నర్సిలు మరియు తాహెర్ అలీ మండలాధ్యక్షులు, వినోద్ పాటిల్,రమేష్ చౌహాన్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, జ్ఞానేశ్వర్, మరియు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు





## సివిల్ సప్లై కార్మికుల వేతన ఒప్పంద అమలు చేయాలి

### సివిల్ సప్లయ్ కార్మికుల వేతన ఒప్పందం జి ఒ ను విడుదల చెయ్యాలి

### టి యు సి ఐ

**జనవరి 3 తెలుగు వెలుగు ఖమ్మం**

సివిల్ సప్లయ్ హమాలీల వేతన ఒప్పందం అక్టోబర్లో జరిగింది. దానికి సంబంధించిన జీవో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని గత రెండు రోజుల నుండి సమ్మె చేస్తున్న సివిల్ సప్లై కార్మికులకు మద్దతుగా ఈరోజు ఖమ్మం నగరంలోని సివిల్ సప్లయ్ ఆఫీస్ దగ్గర కార్మికుల ను ఉద్దేశించి టియుసిఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ మీరు చేస్తున్న సమ్మె న్యాయమైనది కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని గత పాలకొలనుసిస్తున్న విధానాలే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్నదని కార్మికులకు ఇచ్చిన వేతన ఒప్పందం పైన జీ ఓ తక్షణ విడుదల చేయాలని లేనియెడల అన్ని కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తారని ఈ రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించడం జరుగుతుంది. ఇప్పటికైనా సివిల్ సప్లయ్ కమిషనర్ గారు సమ్మెపై అధ్యయనం చేసి ఆలోచించి తక్షణ సమ్మె నిర్మింపజేసి తగు విధంగా తగు చర్యలు తీసుకోవాలని కార్మికులకు పెంచిన వేతనాలు విడుదల చేయాలని వారు ప్రభుత్వంని డిమాండ్ చేయడంజరిగింది.ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఖమ్మం ఏరియా అధ్యక్షులు మూలకలపల్లి లక్ష్మీనారాయణ తెలంగాణ ప్రగతిశీల మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సభ్యులు బొమ్మ కంటి రమేష్ నాయకులు రెడ్డి గారు వీరబాబు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.ఇట్లు...... %వీ% లక్ష్మీనారాయణ అధ్యక్షులు ( టి యు సి ఐ ఖమ్మం ఏరియా కమిటీ



## కోదండ రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

నిరంతరం రైతు సంక్షేమం కోసం పరితపిస్తూ ఎన్నో ఏళ్లుగా అనేక పోరాటాలు సాగిస్తూ గెరిపేనా ఓవటమైన రైతుల సంక్షేమమే నా జీవితం అంటూ రైతులందరికీ స్ఫూర్తినిస్తూ ముందుకు సాగుతున్న మన వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాను ఇచ్చారు వరంగల్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు స్వీట్ తినిపించారు.ఇ కార్యక్రమంలో తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుంకిట అన్వేష్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ స్టేట్ వైస్ చైర్మన్ దొండపాటి ఆదిరెడ్డి మరియు వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు మాజీ ఎమ్మెల్సీ రాము నాయక్ రైతు కమిషన్ మెంబర్ సునీల్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## పలు గ్రామాలలో పర్యటించిన వ్యవసాయ అధికారులు రైతులకు సలహాలు సూచనలు

**కూసుమంచి తెలుగు వెలుగు జనవరి 3**

ఈరోజు కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం మరియు భగత్వీడు గ్రామాలలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సరిత మరియు మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి భాస్వరం కరిగించే బ్యాక్టీరియాపై నారు కట్టలు పి ఎస్ బి ద్రావణంలో ముంచే పద్ధతి మరియు ప్రధాన పొలంలో వర్మీ కంపోస్టు తో కలిపి వెదజల్లు విధానం గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాస్వరం కరిగించు బ్యాక్టీరియాను వినియోగించడం వలన భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులో స్థితిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పి.ఎస్.బి ద్రావణాన్ని విత్తన శుద్ధి ద్వారా నారుకట్టలు ముంచే పద్ధతి ద్వారా మరియు ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చు అని, తద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుండి 25 లీటర్ల నీటిలో 500 మిల్లీలీటర్లు పిఎస్బి ద్రావణాన్ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు వేసుకోవాలి, ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువులో ఒక లీటర్ పి ఎస్.బి ద్రావణాన్ని కలిపి చల్లుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు.





## ప్రజా ప్రతినిధులకు అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జనంపల్లి పురంధర్ రెడ్డి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

నూతన సంవత్సర శుభ సందర్భంగా కూకట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తుని, ఎస్ఐలు రామకృష్ణని సంజీవ తదితరులను కలిసిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పిఏసి చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని, వనపర్తి జిల్లా కురుమూర్తి స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పురంధర్ రెడ్డి ఎస్ శ్రీధర్ రావు, ఆరు ప్రసాద్, శ్రీనివాసరావు, రామరాజు, జి ప్రసాద్, ఎస్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లా ప్రాంత పద్మశాలి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ను, మహిళ విభాగం క్యాలెండర్ ను సంగారెడ్డి రాజంపేటలో ఆవిష్కరించారు .. .

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు, రాష్ట్ర పద్మశాలి అధ్యక్షులు మురళీ ,మహిళా విభాగం అధ్యక్షురాలు రూప హాజరయ్యారు...అనంతరం జిల్లా ప్రాంత పద్మశాలి నూతన కార్యవర్గానికి నియామక పత్రాలను ఎమ్మెల్యే చేతల మీదుగా అందజేశారు ... ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ...మీరే అభ్యర్థులమని నా గెలుపుకు కృషి నా ప్రతి ఒక్కరికీ శిరస్సువంచి పాదాభివందనం ...పద్మశాలి సంఘం నేతల సమస్యలను కొట్లాడైన సాధించుకుందాం... మీరు అందరూ నాకు సహకరించాలి ... కలిసి ఉంటే నిలిచి ఉంటాం...విడిపోతే పడిపోతాం.. కొలిసిపోతే బలసిపోతం... ఆ నానుడి దృష్టిలో ఉంచుకొని ముందడుగు వేయాలి ...మీకు అండగా ఉంటా... పద్మశాలి సంఘం నేతల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డిని కలిస్తా...కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం నేతలు మహిళలు పాల్గొన్నారు



## భీమా కోరేగావ్ యుద్ధ వీరుల స్ఫూర్తితో...

### రాజ్యాంగన్ని గెలిపిద్దాం.., మనువాదాన్ని ఓడిద్దాం..

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సామాజిక న్యాయం కోసం ఐక్యంగా పోరాడుదాం...అగ్రకుల ఆధిపత్యం అణిచివేతలపై జరిగిన యుద్ధమే భీమా కోరేగావ్ యుద్ధం కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్లిబీమా కోరేగావ్ యుద్ధ వీరుల విజయోత్సవ దినం సందర్భంగా సంగారెడ్డిలోని డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ భవన్ లో అంబెడ్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి యుద్ధంలో అరవీరులకు నివాళ్లు అర్పించడం జరిగింది...ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, సీనియర్ దళిత నాయకులు నాగయ్య సీనియర్ న్యాయవాది అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పి. రామారావు లు మాట్లాడుతు 1818 సంవత్సరంలో మహారాష్ట్ర భీమా నది పరివాహక ప్రాంతం కోరేగావ్ గ్రామ వద్ద పీష్వా బాజీరావు బ్రాహ్మణ రాజు ఆధిపత్యానికి అణిచివేతకు వ్యతిరేకంగా ఆత్మగౌరం కోసం జరిగిన యుద్ధం భీమా కోరేగావ్ అని అన్నారు.. 500 మంది మహర్ దళితుల సైన్యం 28వేల మంది పీష్వా బాజీరావు రాజు సైన్యం కు జరిగిన యుద్ధంలో పీష్వా సైన్యం ను ఓడించి మాహర్ దళితుల సైన్యం గెలిచిందని అన్నారు... ఆ కాలంలో దళితులు ఎదుర్కొన్న తీవ్రమైన కులవివక్ష అంటరానితనం కుల పీడన మూతికి ముంత ముడ్డికి చీపురు వంటి దుర్మార్గ వివక్షను రద్దు చూసి ఆత్మగౌరవం కల్పిస్తే బ్రిటిష్ వాళ్ల వ్యతిరేకంగా పిష్వా రాజుల తరపున యుద్ధంలో పాల్గొంటామని అడిగితే పిష్వా రాజు అంగీకరించలేదు ఆత్మగౌరం స్వాభిమానం కనిపిస్తాం బ్రిటిష్ చెప్పడంతో వాళ్ళ తరపున యుద్ధంలో పాల్గొని 28 వేల మంది పిష్వా రాజు సైన్యం ను 500 మంది మహర్ దళితుల యుద్ధ వీరులు ఓడించారని అన్నారు భీమా కోరేగావ్ మహర్ స్ఫూర్తితో మనువాదాన్ని ఓడించాలని రాజ్యాంగాన్ని గెలిపించాలని అన్నారు పోరాడుదామని సామాజిక న్యాయం సాధన కోసం ఐక్యంగా పోరాడుదామని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ కెవిపిఎస్ జిల్లా ఆఫీస్ బేరర్స్ బి.ప్రవీణ్ ,దాసు జిల్లా కమిటీ సభ్యులు దత్తు యువ న్యాయవాది బేలూరి సురేష్ నాయకులు శ్రీనివాస్ శ్రీకాంత్ నితిన్ తదితరులు పాల్గొన్నారు





# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు,పల్లకిసేవ మరియు అన్నదానం

**కొడిమ్యాల:జనవరి2(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని గోపూజ,స్వామి వారి పల్లకి సేవ,సహస్ర పుష్ప అభిషేకం నిర్వహించడం జరిగింది. ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో స్వామివారి కళ్యాణంకు వచ్చిన ఓడి బియ్యం ను స్వామివారి ప్రసాదంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం ఆలయ అర్చకులు నాగరాజు రమేష్,ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో భక్తులు,దాతలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# అన్ని రకాల పంటలకు న్యాయమైన మద్దతు ధర ప్రకటించాలి

**తెలుగు వెలుగు ఖమ్మం**

అన్నిపంటలకు న్యాయమైన కనీస మద్దతు ధరలు ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తదితర ఫలితాంగ సమస్యలపై జరిగే జనవరి 9 డిమాండ్ డే ను జయప్రదం చేయండి:కెచ్చల రంగారెడ్డి డిమాండ్ కనీస మద్దతు ధర హక్కుగా చట్టం చేసి అన్ని పంటలకు న్యాయమైన ధరలు నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తదితర రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జనవరి 9న ఇండియా డిమాండ్ డే గా పాటించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి ప్రజలను కోరారు, ఈరోజు అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశంలో కేచ్చల రంగారెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా నాలుగు రంగు రైతు సంఘాలు కలిసి అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయూకేఎస్) గా ఏర్పడి రైతాంగ సమస్యల పరిష్కారం కోసం జనవరి 9న డిమాండ్ డేగా నిర్వహించాలని పిలుపునిచ్చాయి .కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ నాయకత్వం లో గల మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాన్ని అనుసరించినటువంటి ఫలితంగా వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయినదని, ఫలితంగా రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి రైతులకు ఆదాయం పెంచుదలకు కృషి చేయకుండా రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ రైతులను నట్టేట ముంచుతుందని అన్నారు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధానాల ఫలితంగా రైతాంగం ,ప్రజలు అనేక సమస్యలనూ ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కోసం ప్రజలంతా ఐక్యంగా డిమాండేగా జనవరి 9న ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు, కనీస మద్దతు ధర లు




రైతుహక్కు చట్టంగా చేసి అన్ని పంటలకు న్యాయమైన మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కూలీలకు రోజుకు 600 రూపాయలు చెల్లించాలని, ఉపాధి పనులు 200 రోజులకు పెంచాలని, అటవీ హక్కుల చట్టం సమగ్రంగా అమలు చేయాలని,పోడు సాగుదారులందరికి పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భూమి లేని వారికి భూమి, అన్నార్తులకు అన్నం, నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు చర్యలు తీసుకోని యెడల భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు .ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు కొల్లేటి నాగేశ్వరరావు పాశం అప్పారావు కీళ్లారు లక్ష్మణ్ కుర్ర ఎంకన్న మారుతి మల్లయ్య బానోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# హాస్టల్లో కొత్త మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

## విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**జనవరి 2 తెలుగు వెలుగు:**

జిల్లాలో కొత్త మెనూ ప్రకారం,నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.గురువారము కలెక్టర్ చాంబర్ లో ఎస్సి, బిసి, మైనార్టీ , గిరిజన సంక్షేమ శాఖ ల అధికారులతో కొత్త మెనూ ను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్స్ లో ప్రతి రోజు నూతన మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు రుచి కరమైన వంట చేయడం కోసము అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడము,వంట సామాగ్రి ఏర్పాటు, వంటకు ఉపయోగించే సరుకులు కూరగాయలు అన్నింటిలో నాణ్యత పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాఖల వారిగా రేట్ చాట్ ప్రాకారమ కొత్త మెనూ ను పాటించాలని అధికారులకు ఆదేశించారు. హాస్టల్స్ లో మైనర్ రిపైర్స్ పూర్తి చేయాలనీ, విద్యార్థులకు త్రాగునీరు, టై లెట్స్ , ఫ్యాన్స్ , కిటికీలు, డోర్స్ అన్నింటిని పూర్తి చేయాలనీ ఆదేశించారు. అనంతరం అయన మాట్లాడుతూ జిల్లా లో కుక్కల బెడద నివారించడానికి జిల్లాలోని 4 మున్సిపాలిటీ లలో 4 %ూదీజ% సెంటర్స్ నెలకొల్పి స్తానిక పశు వైద్యులచే కుక్కల జనన నియంత్రణ ఆపరేషన్స్ చేశామని అన్నారు. ఇప్పటి వరకూ 700 వరకు వీధి కుక్కలలో జనన నియంత్రణ ఆపరేషన్స్ పశు



వైద్యులు చేశారని తెలిపారు. వీది కుక్కలను పట్టడానికి ఆంధ్రా ప్రాంతానికి చెందిన అనుభవజ్ఞులైన వ్యక్తులను నియమించామని ,పట్టిన కుక్కలను ఉంచడానికి 4 సెంటర్లలో ఒకొక్క చోట 50 కుక్కలను పెట్టడం కోసం ప్రత్యేక%శీ%గా బోనులు తయారుచేయించి అందులో కుక్కలను విడివిడిగా ఉంచి ఆపరేషన్స కు ముందు ఆపరేషన్స్ తర్వాత 5 రోజుల వరకు ఆహారం నీరు మందులు ఇచ్చి ఆ తర్వాత వాటి వాటి ప్రాంతలలో విడిచిపెడతారని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి ,డి ఆర్ డి ఓ శ్రినివాష్, ఎస్సి అభివృధి అధికారి మల్లేశం, బిసి అధికారి ఉపేందర్,,గిరిజిన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, మైనార్టీ అధికారి హనుమంత రావు, తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు

**వనపర్తి ప్రతినిధి జనవరి 2 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,జిల్లా బి.ఆర్.ఎస్ అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వాకిటి.శ్రీధర్ కి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్, ఉంగ్లమ్ తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి,వడ్డేమాన్.రవి, రాజేందర్, చిట్యాల.రాము,తోట.శ్రీను నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్ పాల్గొన్నారు.



# హమాలి కార్మికుల నిరవధిక సమ్మెకు ప్రజాసంఘాల మద్దతు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రంలో సివిల్ సప్లయిస్ గోడౌన్ వద్ద సమ్మె చేస్తున్న హమాలీ కార్మికుల సమ్మెకు ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సివిల్ సప్లయిస్ హమాలీలను కార్మికులుగా గుర్తించకుండా శ్రమదోపిడీకి పాల్పడుతుందని అన్నారు అనేక పోరాటాల ఉద్యమాల తరువాత ప్రభుత్వము గత 15 సంవత్సరాల క్రితము యూనియన్లతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందపకారం ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి హమాలిరెట్లు పెంచి అమలు చేస్తామని అంగీకరించి అమలు చేయకుండా దాటువేయడం ప్రభుత్వము కార్మికుల పట్ల కాలయాపన చేస్తుంది డిసెంబర్ 18న వందలాదిమంది హమాలీ కార్మికులు రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్యాలయాన్ని ముట్టడించిన వెంటనే జీవో విడుదల చేసి పెరిగిన హమాలిరేట్లను బకాయిలతో సహా చెల్లించాలని ప్రభుత్వానికి చెప్పినప్పటికీ జీవో విడుదల చేయకపోతే 1. జనవరి 2025 నుండి నిరవధిక సమ్మె చేస్తామని హమాలీ కార్మికులు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చిన స్పందించగా పోవడం విడ్డూరంగా ఉంది ఇప్పటికైనా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసి హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే వామపక్ష ప్రజాతంత్ర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హమాలీ కార్మికుల నిరవధిక సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టి.ఎం.ఆర్. పి. ఎస్. రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అంజయ్య మాదిగ. తెలంగాణ అంబేద్కర్ జిల్లా కోకన్వీనర్ జంగిలి భాస్కర్ హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు జలగం బిక్షపతి హమాలీ కార్మికులు. జలగం మోహన్ కొండేటి శీను జలగం రవి వెలమకంటి భుజంగం జలగం స్వామేలు బరిగేలా ప్రకాశం జనగాం సుమన్ కొండేటి సంపత్ గుండె వెంకన్న అయిత రాజు కొండేటి శ్రీకాంత్ జలగం సుమన్ కొండేటి రవి ఉప్పునూతల శ్రీను తిరుపతి సమ్మక్క కత్తుల రాజు కొండబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు




# మృతుల కుటుంబాలకు పరామర్శించిన

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

ఐనవోలు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో మడికొండ మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు మామ రాజారపు మల్లయ్య అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుఅనంతరం ఐనవోలు మండల కేంద్రం లోని శతనాల పుష్పలత, బరిగేల రత్నము, కత్తుల నాగలక్ష్మి మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అనంతరం పున్నెల్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జిల్లా గోపి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్ గౌడ్, ఎస్టి సెల్ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నకరకంటి మోహన్, మాజీ ఎంపిటిసి మధు, మండల మహిళ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు యాకర సాంబయ్య, మండలఅధికార ప్రతినిధి కొతూరి సునీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగేల భాస్కర్, ఇల్లందుల సారయ్య తదితరులు పాల్గొన్నారు.





# కొమురంభీమ్ విగ్రహానికి నివాళులర్పించిన ఏఎస్పి

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, జనవరి : 02**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్ ఎస్పిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన ఏఎస్పి చిత్తరంజన్ జోడేఘాట్ లోని కొమురంభీమ్ విగ్రహాని గురువారం సందర్శించి నివాళులు అర్పించారు. కొమురంభీమ్ మ్యూజియం సందర్శించి గిరిజన ఆచార సంప్రదాయాలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రజలకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉండి సహాయం అందిస్తామని తెలిపారు. అదేవిధంగా కేరమేరి పోలీస్ స్టేషన్ను సందర్శించి ఫైళ్లను సిబ్బంది పనితీరునుఅడిగి తెలుసుకున్నారు.



# ఆటో యూనియన్ గ్యారీమ్ ధావత్ లో పాల్గొన్న

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

## ఆటో యూనియన్ నాయకుల కు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన

## మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి జనవరి 2 తెలుగు వెలుగు న్యూస్**

భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం(ఆటో యూనియన్ కొత్త బస్ స్టాండ్)వారు గుంపుగట్టు కందూరు ధావత్ నిర్వహించినారు.ఈ ధావత్ కు హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేసిన వారితో పాటు కలసి భోజనం చేశారు.రావుల శుభాకాంక్షలు. గ్యారీమ్ ధావత్ నిర్వహించిన ఆటో యూనియన్ నాయకులకు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు అని వార్యకారణాల వల్ల తాను రాలేక పోయానని గుంపు గట్టయ్య ఆశీషులు మనందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులు తాత రాములు, జంగిడీ.వెంకటేష్,మాజీ అధ్యక్షులు యాదయ్య,రాజు మరియు బి.ఆర్.ఎస్ నాయకులు గట్టు యాదవ్, పి.రమేష్ గౌడ్ ,వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్, ఉంగ్లమ్మ. తిరుమల్,గంధం.పరంజ్యోతి,చిట్యాల.రాము, వంశీ, తోట.శ్రీను నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.





# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

సమగ్ర శిక్ష ఉద్యోగులకు పూర్తి మద్దతునిస్తాం

రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు వారికిఅండగా నిలవాలి

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో బిసి జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 2 తెలుగు వెలుగు :**




సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు వికారాబాద్ జిల్లా కేంద్రం ఆర్డీవో కార్యాలయం వద్ద తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 28వ రోజు రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షహోదలో వరంగల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని దాని వెంటనే అమలు చేయాలని గత 28 రోజుల నుండి వికారాబాద్ జిల్లాల నుండి సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అని ఈ సమ్మె ద్వారా ఉద్యోగులే కాకుండా వీరిపై ఆధారపడి చదువుతున్న విద్యార్థులు నష్టపోతారని సమాన పనికి సమాన వేతనం అందక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని ఈ రోజుల్లో అడ్డ కూలీల కూడా 1200 రూపాయలు ఇస్తున్నారని కానీ దాదాపుగా 20 సంవత్సరాలుగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు మాత్రం 6500 నుండి 25 వేల వరకు జీతాలు ఇవ్వడం సరియైనది కాదని అందుకే ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదనను అర్థం చేసుకొని రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు వారికి మద్దతుగా నిలవాలని రాజ్ కుమార్ కోరారు సమగ్ర శిక్ష ఉద్యోగులకు బీసీ సంఘం పూర్తి అండగా ఉంటుందని మీరు ఎలాంటి కార్యాచరణ తీసుకున్న మా సంపూర్ణ మద్దతు ఉంటుందని రాజ్ కుమార్ తెలిపారు ఈ దీక్ష శిబిరంలో జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగ నాయకులు గంగానాయక్ స్వప్న రెడ్డి ప్రభాకర్ ప్రభావతి బీసీ సంఘం జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్ బిసి నాయకులు సయ్యద్ లాల్ గుట్లపల్లి నవీన్ వివేక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్జున అవార్డుకు ఎంపికైన జీవంజి జీప్తికి శుభాకాంక్షలు తెలియజేసిన

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**




కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన క్రీడా పురస్కారాలలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామానికి చెందిన జీవంజి దీప్తి పారా అథ్లెటిక్ మూడవ స్థానం సాధించిన సందర్భంగా కేంద్ర క్రీడల శాఖ అర్జున అవార్డుకు ఎంపిక చేసిన తర్వాత సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పక్షాన మరియు నా వర్ధన్నపేట నియోజకవర్గం పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు అని తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

# పలు కుటుంబాలను పరామర్శించిన

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**కూసుమంచి తెలుగు వెలుగు జనవరి 3**

మండలంలో ఇటీవల కాలంలో ఇటీవల సిపిఎం పార్టీ సభ్యులు, సానుభూతిపరులు మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆయా కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గురువారం మండలంలోని జజ్జులరావుపేట గ్రామంలో కల్లూరి గూడెం సొసైటీ మాజీ చైర్మన్ వెల్లంపల్లి అశోక్ మాతృమూర్తి వెల్లంపల్లి నాగమ్మ, మండలంలోని ముత్యాల గూడెం గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన తాటికోండ రామారావు ఇటీవల కాలంలో మృతిచెందగా గురువారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అయా గ్రామాల్లో నాగమ్మ , రామారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మండలంలోని ముత్యాల గూడెం గ్రామంలో ఇటీవల కరెంట్ షాక్ గురై మృతి చెందిన తాటికోండ రామారావు ఇంటికెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జి బండి రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వై.విక్రమ్,మల్లెల సన్మతరావు, షేక్ బషీరుద్దీన్, జబ్బర్, మాజీ జడ్పిటిసి సభ్యురాలు ఎర్రబోయిన భారతి,మండల కమిటీ సభ్యులు, మూడు గన్యా నాయక్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, జవ్వాజీ శ్రీను,, వెంకటయ్య, పడిశాల శేషయ్య, ఎస్. కే బాబు, చేగొమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శ్రీను, చిట్టూరి వెంకటేశ్వరరావు, కృష్ణయ్య,తాళ్లూరి రవి, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు



# ప్రాణాలను బలి తీసుకుంటున్న చైనా మాంజా:

## తీవ్ర పరిణామాలు, పోలీసులు కఠిన చర్యలు

**భద్రాద్రి కొత్తగూడెం తెలుగు వెలుగు**

చంద్రుగొండ మండలం గుర్రాయి గూడెం గ్రామంలో చైనా మాంజా దారంతో మరో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బైక్‌పై వెళ్తున్న ఏరువా కృష్ణారావు అనే వ్యక్తి గొంతుకు మాంజా దారం తగిలి తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రస్తుతం ఆయనను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు.

ఈ ఘటన పతంగుల కోసం ఉపయోగించే చైనా మాంజా కారణంగా చోటుచేసుకున్న ప్రమాదాల నుండి ప్రజలను రక్షించాల్సిన అవసరాన్ని మరోసారి నొక్కిచెప్పింది. చైనా మాంజా వినియోగం పట్ల ప్రజల అవగాహనను పెంచేందుకు పోలీసులు మరియు స్వచ్ఛంద సంస్థలు ప్రయత్నిస్తున్నప్పటికీ, వీటి విక్రయాలు ఇంకా కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

**పోలీసుల ముమ్మర తనిఖీలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, ఇల్లందు డీఎస్పీ చంద్రభాను ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు పట్టణంలోని పతంగి షాపులపై ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో అనుమానాస్పదంగా ఉన్న దారాలను స్వాధీనం చేసుకున్నారు. పతంగి షాపుల యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించి, చైనా మాంజా విక్రయాలు చేయకూడదని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**చైనా మాంజా దారాలతో ప్రమాదాలు**

చైనా మాంజా దారం వల్ల చిన్నారులు, పెద్దవాళ్లు మాత్రమే కాకుండా పక్షులు కూడా గాయపడి మరణిస్తున్నారు. నైలాన్ మరియు సింథటిక్ దారానికి గాజు, ప్లాస్టిక్ పొడి





పూసి తయారు చేసిన ఈ మాంజా, సాధారణ దారానికి ఎంతో పదునుగా ఉండటంతో, రోడ్లపై వెళ్తున్నవారి మెడలకు చుట్టుకొని ప్రాణాపాయాన్ని కలిగిస్తోంది.

**బాధితుల డిమాండ్లు**

చైనా మాంజా బ్యాన్‌ను అమలు చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చైనా మాంజా కారణంగా జరిగిన గత ఘటనలను పరిగణలోకి తీసుకుని, ప్రభుత్వాలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

**పోలీసుల హెచ్చరిక**

ప్రజల ప్రాణాలు కాపాడేందుకు పతంగుల కోసం చైనా మాంజా విక్రయాలు పూర్తిగా నిలిపివేయాలని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు ఉంటాయని పోలీసులు తెలిపారు. ప్రజలంతా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు.

# వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలి

**తెలుగు వెలుగు జనవరి 2**



శంకర్ పల్లి మీదుగా వెళ్లే వాహనదారులు రెండు రోజులపాటు ట్రాఫిక్ పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్ వెంకటేశం అన్నారు. శంకర్పల్లి పట్టణంలో జరిగే %×జీజుహీూ+ూా౧% కార్యక్రమం కోసం ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. శంకర్ పల్లి పట్టణంలోని అతిథి గ్రౌండ్ లో ఈ నెల 3 నుండి 5 వరకు %×జీజుహీూ+ూా౧% కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కావున శంకరపల్లి పట్టణం నుండి వెళ్లే హెవీ లోడ్ వెహికల్స్ శంకరపల్లి పట్టణంలోకి రాకుండా ఈ క్రింది విధంగా దారి మళ్ళించడం జరుగుతుందన్నారు. తాండూరు, వికారాబాద్ నుండి సంగారెడ్డి పటాన్చెరు వెళ్లే భారీ వాహనాలు మోమిన్ పేట్ సదాశివపేట నుండి సంగారెడ్డి - పటాన్చెరు వెళ్లాలని, లేదా తాండూరు, వికారాబాద్ నుండి సంగారెడ్డి, బిడిఎల్, పటాన్‌చెరువుకు వచ్చే భారీ వాహనాలు ముత్తంగి టోల్ గేట్ వద్ద %ూ==% ఎగ్జిట్-3 ద్వారా చేవెళ్ల- %ఋూూ - ూ==% వెళ్లాలన్నారు. %దీఱూ%, పటాన్‌చెరువు, సంగారెడ్డి నుండి వచ్చే భారీ వాహనాలను కంది వద్ద సదాశివపేట - మోమిన్‌పేట్-పెద్దేముల్-వికారాబాద్-తాండూరు మీదుగా మళ్లించాలని, పరిగి, షాద్‌నగర్ నుంచి సంగారెడ్డి, ఓడీఎఫ్, పటాన్‌చెరు వెళ్లే భారీ వాహనం శంషాబాద్ ఓఆర్ఆర్ -నార్సింగి-ఓఆర్ఆర్ ఎగ్జిట్-3 మీదుగా ముత్తంగి టోల్‌గేట్ పటాన్‌చెరువు- ముంబై హైవే మీదుగా వెళ్లాలన్నారు. సంగారెడ్డి, పటాన్‌చర్, బీడీఎల్ నుంచి షాద్‌నగర్, పరిగి వైపు వచ్చే భారీ వాహనాలు ఓఆర్ఆర్ ఎగ్జిట్-3 మీదుగా ముత్తంగి టోల్‌గేట్-శంషాబాద్ ఎగ్జిట్-16-బెంగుళూరు హైవే-షాద్‌నగర్ మీదుగా వెళ్లాలని, నార్సింగి నుండి శంకర్‌పల్లికి వచ్చే భారీ వాహనాలను %ఋూూ% నార్సింగి - మొయినాబాద్ - చేవెళ్ల - వికారాబాద్ మీదుగా వెళ్లి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సూచించారు.

# జమ్గి (కే ) గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా మేత్రి డేవిడ్ మాదిగ, ఉపాధ్యక్షులుగా ఎర్రోళ్ల హనుమంత్ మాదిగ

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి జనవరి 02**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని జమ్గి (కే ) గ్రామంలో ఎమ్మార్పీఎస్ తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ,ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య మాదిగ,బి.సాయిలు సహాయ కార్యదర్శి చిలుక గంగారం మాదిగ,ఆధ్వర్యంలో జమ్గి (కే ) గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుగా మేత్రి.డేవిడ్ మాదిగ, ఉపాధ్యక్షులుగా ఎర్రోళ్ల హనుమంత్ మాదిగ,ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాములు మాదిగ,సహయ కార్యదర్శిగా మేత్రి.పెంటయ్య మాదిగ,గ్రామ కమిటీ సభ్యులుగా మేత్రి.నాగయ్య మాదిగ,మేత్రి భీమయ్య మాదిగ,మేత్రి.సాయిలు మాదిగ,ఎర్రోళ్ల రాములు మాదిగ,మేత్రి లక్ష్మణ్ మాదిగ,మేత్రి నగేష్ మాదిగ,ఎర్రోళ్ల.నాగయ్య మాదిగ,మేత్రి.శంకర్ మాదిగ,మేత్రి. యేసయ్య మాదిగ,ఎర్రోళ్ల.దేవదాస్ మాదిగ,మేత్రి.శ్రీనివాస్ మాదిగ,మేత్రి.అశోక్ మాదిగ,ఈ కార్యక్రమంలో జమ్గి ( బి ) గ్రామ అధ్యక్షులు లాలయ్య మాదిగ, ఉపాధ్యక్షులు మేత్రి.సాయిలు మాదిగ,ఘనపూర్ గ్రామ అధ్యక్షులు,శ్రీను మాదిగ,ప్రధాన కార్యదర్శి మేత్రి.సాయిలు,జాన్ మాదిగ మారుతి,మనోహర్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు






# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన

## శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 02**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ఈ రోజు వివిధ మండలాలకు చెందిన అవి మనూర్ మండల మొత్తం చెక్కులు 17 మరియు నారాయణఖేడ్ మండల మొత్తం చెక్కులు 54 మరియు నిజాంపేట్ మండల మొత్తం చెక్కులు 20మరియు కల్హేర్ మండల మొత్తం చెక్కులు 10 చెక్కులను లను లబ్ధిదారులకు అందజేసిన గౌరవ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మంచి వైద్యం అందాలని దృష్టిలో ఉంచుకొని ఐదు లక్షల ఆరోగ్యశ్రీ ఉన్న పథకాన్ని 10 లక్షల కు పేదవానికి సహాయపడే విధంగా ఈ ఆరోగ్య శ్రీ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు గతంలో ఈ బిఆర్ఎస్ నాయకులు హాస్పిటల్లో చేరకున్న సరే దొంగ ఆసుపత్రి పత్రాలను సృష్టించి లక్షల రూపాయలను దోచుకున్నారు అలా జరగకుండా మా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ప్రతి ఆసుపత్రిలో ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# కంగ్టి మండల తాహసిల్దార్ గారిని సన్మానించిన

## భీమ్ ఆర్మీ నారాయణఖేడ్ అధ్యక్షుడు అనుముల తుకారాం

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి జనవరి 02**

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల తాహసిల్దార్ గారిని ఖేడ్ భీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుముల తూకారాం గురువారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు అనంతరం భీమ్ ఆర్మీ సెక్రెటరీ ఉమా సింగ్ మాట్లాడుతూ భూ సమస్యలపై మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ కంగ్టి మండల్ అధ్యక్షుడు గౌతమ్ కృష్ణ సాగర్ తదితరులు పాల్గొన్నారు



# షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ కలిసిన

## కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్

**వనపర్తి ప్రతినిధి జనవరి 2**

**తెలుగు వెలుగు న్యూస్**

షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ కలిసిన కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు రాష్ట్ర అధ్యక్షులు ఏదుల్ల గౌరీ శంకర్ ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బైండ్ల భవనీయ సంఘం వినతి పత్రం అందజేసిన సుప్రీం కోర్ట్ తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ బహిరంగ విచారణ మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఏదుల్ల గౌరీశంకర్ ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని వివిధ జిల్లాల అధ్యక్ష ,కార్యదర్శుల ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ ని కలిసిన బైండ్ల కులాన్ని సామజికంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ,ఉపాధి రాజకీయంగా వెనుకబడిన కులంగా గుర్తించాలని రాష్ట్ర కమిటీ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమిషన్ తో మాట్లాడుతూ 2011 జనాభా గణంకాల ప్రకారం కేవలం 19000 వేల జనాభా మాత్రమే బైండ్ల కులాన్ని చూపించారాని అవి తప్పుడు లెక్కలుగా పరిగణించిన ప్రస్తుతం జరుగుతున్న సర్వే ప్రకారం బైండ్ల జనాభాను పరిగణలోకి తీసుకొని సుమారు 8 లక్షల పై చిలుకు జనాభా కలిగిన బైండ్ల కులానికి న్యాయం చేయాలని అన్నారు. బైండ్ల పూజారులు గ్రామ దేవతల పండుగలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు కమిషన్ ముందు జమిడిక వాయిద్యాలతో కళా ప్రదర్శన నిర్వహిస్తున్నారు కమిషన్ ఆ కళా ప్రదర్శనను నిషితంగా పరిశీలించిన వీడియో రికార్డు చేసుకొని ప్రభుత్వ నివేదికలో పొందు పరుస్తమన్నారు. ఏకసారుప్యత కలిగిన సమూహలైన గ్రామ దేవతల పూజారులు, బైండ్ల, పంబాల, కొలుపుల, ద్యావతి, అసాదుల



పోతారాజులను %ాజ-ూ% ఎస్సీ-ఏ జాబితాలో చేర్చి 7% శాతం తగ్గకుండా రిజర్వేషన్ కల్పించాలని కమిషన్ ని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బిజినపల్లి వెంకట రవీందర్, సహాయ కార్యదర్శి మాడుగుల లింగయ్య, వనపర్తి జిల్లా అధ్యక్షులు కోడిగంటి రాంచందర్, ఉపాధ్యక్షులు కోడిగంటి దామోదర్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మావిళ్ళపల్లి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి బిజినపల్లి సంజీవ, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు సంధ్య పరుశరామ్, ప్రధాన కార్యదర్శి జరుదొడ్డి రాములు, నారాయణపేట జిల్లా కన్వీనర్ సాదోల శివకుమార్, కో- కన్వీనర్ బొజ్జ భరత్ కుమార్, మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ వంకేశ్వరం శ్రీనివాస్, కో- కన్వీనర్ వంకేశ్వరం రమేష్, వంకేశ్వరం సిద్దులు మరియు వివిధ జిల్లాల, మండల కమిటీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కు వచ్చే ఆదరణ ను చూసి ఓర్వ లేక పోతున్న

### భారస నాయకులు టిపిసిసి మెంబర్ దరిపల్లి చంద్రం.

**తెలుగు వెలుగు ప్రతి నిధి కరీంనగర్ జనవరి 2**

గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ నాయకులు ఎన్నో కేసులను కప్పిపుచడం వల్లే క్రైమ్ కేసులు తగ్గాయి కానీ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే క్రైమ్ ఎక్కువ జరిగిందని టీపీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం ఆరోపించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రం మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తనపై అక్రమంగా 23 కేసులు బనయించారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పోలీసులు, చట్టం తమ పని తాము చేసుకుంటున్నాయనీ, ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదు కాబట్టి కేసులు పెరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక క్రైమ్ పెరిగింది అన్న బిఆర్ఎస్ నాయకుల మాటల్లో వాస్తవం లేదన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు తగ్గాయి అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా ప్రజలు వాటిని నమ్మే స్థితిలో లేరన్నారు...



## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆశయాలను కొనసాగించాలి

### స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని

### టీపీసీసీ ఎస్టీ సెల్ కో-ఆర్డినేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాయపురం సాంబయ్య

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

గురువారం రోజున ఖమ్మం రోడ్ వద్దగలవారి కార్యాలయంలో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ దేశంలో ఆర్థిక వ్యవస్థను ఒక గాడిలో పెట్టిన గొప్పవ్యక్తి, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అన్నారు. ఆయన లేనిలోటును ఎవరుతీర్చలేదన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇల్లందుల సమ్మయ్య, ఎలీషా, సుమతి,రబ్బానీ, పి. సురేందర్, పై. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు హైదరాబాదులో ఎమ్మెల్సీ కవిత ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన19 వార్డు బిఆర్ఎస్ యువ నాయకుడు ప్రవీణ్ యాదవ్

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)



## టిఎస్ యుటిఫ్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన

### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 02**

నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో ఈరోజు టిఎస్ యు టిఫ్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు టిఎస్ యుటిఫ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు





## ట్రాలీ ఆటో బోల్తా కూలీలకు గాయాలు.....

### గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు.

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని చిన్నగొట్టిముక్కుల శివారులో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడిదల మండలం లక్ష్మాపూర్ శివారులో గత కొన్నిరోజులుగా పలు మండలాలకు చెందిన పేద కుటుంబాలకు చెందినవారంతా కస్టోడియన్ భూములు పొదలు తొలగిస్తుండగా విషయం తెలుసుకున్న చిన్నగొట్టిముక్కులకు చెందిన పలువురు పేద కుటుంబాలకు చెందిన మహిళలు కస్టోడియన్ భూములు చదును కోసం లక్ష్మాపూర్ గ్రామానికి వెళ్లగా అక్కడ గుమ్మడిదల పోలీసులు పలువురిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించగా గమనించిన మహిళా కూలీలు టాటా ఎస్ ట్రాలీ ఆటోలో గుమ్మడిదల పోలీస్ స్టేషన్ ముందు ధర్నాలో పాల్గొనడానికి వెళ్తుండగా చిన్నగొట్టిముక్కుల శివారులో టిక్యా దేవమ్మ గూడ గ్రామపంచాయతీ సమీపంలో ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొట్టడం జరిగినది. ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలందరు ఆటోలో నుండి కిందపడిపోయి తీవ్రంగా గాయపడగా సమాచారం అందుకున్న శివ్వంపేట పోలీసులు చికిత్స నిమిత్తం శివ్వంపేటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగినది.

క్షతగాత్రులను పరామర్శించిన నాయకులు..

టాటా ఎస్ ఆటోలో ప్రయాణిస్తూ చిన్నగొట్టిముక్కుల వద్ద ఆటో బోల్తా పడి తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను శివ్వంపేట సాయిరాం ఆసుపత్రిలో నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ %జ్ఞుఖుతీ% ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త పరామర్శించి ఓదార్చారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.




## డ్రైనేజీ కాలువలు మరియు సీసీ రోడ్డు నిర్మాణం పనుల నాణ్యతను పరిశీలించిన

### శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 02**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని 3 వ వార్డులో ఈరోజు డ్రైనేజీ కాలువల మరియు సీసీ రోడ్డు నిర్మాణం పనుల నాణ్యతను పరిశీలించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ డ్రైనేజీ కాలువల మరియు సీసీ రోడ్డు నిర్మాణంలో క్వాలిటీ మెయింటెయిన్ చేయాలని నాణ్యతలో ఏలాంటి లోపం ఉండొద్దని నాణ్యమైన సిమెంట్ మరియు ఇసుకను వాడాలని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప శేట్కర్,వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ గారు, రాజేష్ చౌహాన్, మాజిద్, హనుమ%శీ%డ్లు, కౌన్సిలర్లు, మరియు వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్,శంకర్ నాయక్, సల్లా ఉద్దీన్,కిషన్ నాయక్, మరియు మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు





## కేటీఆర్, మాధవరం కృష్ణారావు లోను కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన

### ఎర్రబెల్లి సతీష్ రావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ భవన్లో బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ను శేర్లింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీషరావ్ పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావును వారి నివాసంలో కలిసి టిటిడి క్యాలెండర్ అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.






## మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతి

**తెలుగు వెలుగు జనవరి 2 శంకర్‌పల్లి**

సంఘ సేవకురాలు, భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని సామాజిక కార్యకర్త, ప్రభుత్వ ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి పూలే జయంతి అయిన జనవరి మూడవ తేదీని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటిస్తూ గురువారం ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేయడం సావిత్రిబాయికి అర్పించే నిజమైన నివాళులని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల బాలిక, మహిళల విద్య కొరకు సావిత్రిబాయి అహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు. ఆమె త్యాగ ఫలితంగానే నేడు మహిళలు అన్ని రంగాలలో రాణించగలిగి సమసమాజ అభివృద్ధిలో భాగమైనరని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలిపారు.





# అమరావతిలో రూ.2,733 కోట్ల పనులకు పచ్చజెండా

**ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు ఓకే**

**మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం**

**పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19పోస్టులు**

**తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచాలని నిర్ణయం**

**14 అంశాల ఎజెండాలకు ఎపి క్యాబినెట్ ఆమోదం**

**అమరావతి,జనవరి2 తెలుగు వెలుగు:**

అమరావతిలో రూ. 2,733 కోట్లతో చేపట్టనున్న పనులతో పాటు సీఆర్‌డీఏ 44వ సమావేశంలో నిర్ణయం తీసుకున్న రెండు పనులకు ఎపి కేబినేట్ ఆమోదముద్ర వేసింది. మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం తెలిపింది.భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల జారీ అధికారంపై సమావేశంలో చర్చ జరిగింది. అనుమతులు జారీ చేసే అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్ట సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ జరిగినది. మంత్రివర్గ సమావేశంలో 14 అంశాల ఎజెండాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనపై కేబినెట్‌లో చర్చ జరిగింది. జనవరి 8న ప్రధాని మోడీ వైజాగ్ రానున్నారు. వైజాగ్ పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారు. ప్రధాని పర్యటనకు భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచేందుకు, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ఎస్ఐపీబీ ఆమోదించిన రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. రామాయపట్నంలో బీపీసీఎల్ రి÷నైరీ, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. నంద్యాల, వైఎస్ఆర్, కర్నూలు జిల్లాల్లో పవన, సౌర విద్యుత్ ఎ÷-లాంట్ల ఏర్పాటుకు మంత్రివర్గం అంగీకరించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు సమాచారం.అమరావతిలో రెండు ఇంజనీరింగ్ కాలేజీల పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.భవనాలు, లేఔట్‌ల అనుమతులను మున్సిపాలిటీలకు అప్పగిస్తూ చేసిన సవరణ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ. 83 వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ. 80 కోట్ల పెట్టుబడులకు అమోదంశ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ



ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ. 1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ. 1,174 కోట్ల పెట్టుబడులకు ఆమోదం ఇచ్చింది. వీటితో పాటు చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది.ఎస్ఐపిబి అమోదించిన రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ అమోదం తెలపనుంది. ఈ పెట్టుబడులు వలన 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముంది. నెల్లూరు జిల్లా రామయ్యపట్నం లో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు మంత్రి మండలి అమోదం తెలపనుంది. దీని వలన 2,400 మందికి ఉపాధి కలగనుంది. మొత్తం 9 మిలియన్ మెట్రిక్ టన్నులు సామర్థ్యంతో ఐదు బ్లాకుల్లో రానున్న ఈ ప్రాజెక్టులో టౌన్‌షిప్, లెర్నింగ్ సెంటర్, రిఫైనరీ, పెట్రోకెమికల్స్ యూనిట్స్, క్రూడ్ ఆయిల్ టెర్మినల్, గ్రీన్ హెచ్2, అడ్మినిస్ట్రేషన్ బ్లాకులు నిర్మించ నున్నారు. వచ్చే 20 ఏళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి రూ. 88,747 కోట్ల ఆదాయం రానుంది.. 2029లోగా మొత్తం ప్రాజెక్టు పూర్తి కానుంది. విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ. 80 కోట్ల పెట్టుబడులకు అమోదం తెలపనుంది. దీంతో 2 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ. 1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ అమోదం తెలపనుంది. దీని ద్వారా 2,381 మందికి ఉపాధి కలుగనుంది..దీనికి కూడా క్యాబినెట్ ఆమోదం తెలపనుంది.. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ. 83 వేల కోట్ల పెట్టుబడులకు.. వీటితోపాటు సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉంది. గడిచిన ఆరు నెలల పాలన రానున్న ఏడాది పాలనలో తీసుకురావాల్సిన మార్పులు చేర్పులపై మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే మంత్రులందరి నుంచి పర్ఫామెన్స్ రిపోర్టులను తీసుకున్న సీఎం... వాటి పైన, తన వద్ద ఉన్న రిపోర్టుల వివరాలతో కలిపి క్యాబినెట్లో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది.

# కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ప్రారంభమైన హమాలీ కూలీల సమ్మె

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**
**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి, జనవరి : 02**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సివిల్ సప్లయ్ గోదాము వద్ద నేటి నుంచి హమాలీ కార్మికులు సమ్మె చేయనున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేటులు పెంచాలని డిమాండ్ చేస్తూ కార్మిక ఏఐటీయూసీ సంఘం ఆధ్వర్యంలో సివిల్ సప్లై హమాలీ కార్మికులు సమ్మె ప్రారంభించారు. నాయకులు మాట్లాడుతూ పెరిగిన సివిల్ సప్లై హమాలీ రేట్ల జీ.ఓ ను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈఎస్ఐ సౌకర్యం, హమాలీ కార్మికుల ఇన్సూరెన్స్ సౌకర్యం, కల్పించాలని డిమాండ్ చేశారు. బోనస్ పెంచి చెల్లించాలి అని విన్నవించారు. ప్రతి రెండు సంవత్సరాలకు జరిగే ఒప్పందం మేరకు కూలి రేట్లకు సంబంధించి జీవో విడుదల చేయకపోవడంతో పాటు బడ్జెట్ కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ సమ్మెలోకి దిగనున్నారు. ప్రస్తుతం ప్రతి బస్తా దిగుమతి చేసేందుకు బస్తాకు రూ. 26 చెల్లిస్తున్నారు. కొన్ని నెలల క్రితం జరిగిన ఒప్పందం మేరకు రూ. 29 చెల్లిస్తామని ఒప్పందం జరిగింది. ప్రభుత్వం నుంచి, అధికారుల నుంచి గతంలో నిర్ణయించిన రేట్లు అమలు చేయకపోవడంతో సమ్మె చేయాలని హమాలీ కార్మికులు నిర్ణయించారు. దీంతో ప్రభుత్వ చౌక ధరల దుకాణాలకు సరఫరా అయ్యే రేషన్ సరుకులు, రేషన్ బియ్యం గోదాములోనే ఉండిపోనున్నాయి.




# నూతన క్యాలెండర్ ను, మహిళ విభాగం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా ప్రాంత పద్మశాలి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ను, మహిళ విభాగం క్యాలెండర్ ను సంగారెడ్డి రాజంపేటలో ఆవిష్కరించారు .. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు, రాష్ట్ర పద్మశాలి అధ్యక్షులు మురళీ ,మహిళా విభాగం అధ్యక్షురాలు రూప హాజరయ్యారు...అనంతరం జిల్లా ప్రాంత పద్మశాలి నూతన కార్యవర్గానికి నియామక పత్రాలను ఎమ్మెల్యే చేతల మీదుగా అందజేశారు ...ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు మాట్లాడుతూ...మీరే అభ్యర్థులమని నా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి శిరస్సువంచి పాదాభివందనం ...పద్మశాలి సంఘం నేతల సమస్యలను కొట్లాడైన సాధించుకుందాం... మీరు అందరూ నాకు సహకరించాలి ... కలిసి ఉంటే నిలిచి ఉంటాం...విడిపోతే పడిపోతాం.. కొలిసిపోతే బలసిపోతం... ఆ నానుడి దృష్టిలో ఉంచుకొని ముందడుగు వేయాలి ...మీకు అండగా ఉంటా... పద్మశాలి సంఘం నేతల సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డిని కలిస్తా...కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం నేతలు మహిళలు పాల్గొన్నారు ...



# బస్సులపై తెగిపడ్డ విద్యుత్ వైర్లు

## దివాకర్ బస్సులు దగ్ధం

**అనంతపురం,జనవరి2తెలుగు వెలుగు:**

అనంత నగరంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బస్సులు దగ్ధమయ్యాయి. అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జేసీ దివాకర్ రెడ్డికి చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు దగ్ధమయ్యాయి. బస్సులపై కేవీ 11 వైర్ తెగి నిప్పురవ్వలు పడడంతో మంటలు ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగలు చుట్టుప్రక్కల వ్యాపించాయి. దీంతో భయాందోళనలకు గురైన స్థానికులు పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదంలో 4 బస్సులు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదం గురువారం తెల్లవారుజామున జరిగింది. బస్సుల వద్ద ఎవరూ లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం తప్పింది. ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



# స్టీల్ ఫ్యాక్టరీలో అగ్నప్రమాదం

## ఏడుగురు కార్మికులకు గాయాలు

**తిరుపతి,జనవరి2తెలుగు వెలుగు:**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెన్నేపల్లి వద్ద ఎంఎస్ అగర్వాల్ స్టీల్ ఫ్యాక్టరీలో బుధవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. పరిశ్రమలోని ఫర్నేస్ బాయిలర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. పెద్ద శబ్దంతో బాయిలర్ పేలిపోయింది. ఆ సమయంలో అక్కడ పనిచేస్తున్న ఏడుగురు కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వారిని నాయుడుపేట, నెల్లూరు ఆస్పత్రులకు తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, స్టీల్‌ప్లాంట్‌లో రాత్రి షిఫ్టులో 50 నుంచి 70 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. వీరంతా బీహార్‌వాసులేనని స్థానికులు చెబుతున్నారు. యాజమాన్యం వివరాలు చెప్పకుండా గోప్యత పాటిస్తుండటంతో అంతా అయోమయం నెలకొంది.



# వరాహ అవతారంలో రామయ్య

**భద్రాచలం, జనవరి 2 తెలుగు వెలుగు:**

దక్షిణాది అయోధ్య భద్రాచలంలో వైకుంఠ ఏకాదశి అధయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో స్వామివారు దర్శనమిస్తున్నారు. ఇందులో భాగంగా మూడో రోజైన గురువారం వరాహ అవతారంలో స్వామి వారు భక్తులకు అభయమిస్తారు. మహానివేదన అనంతరం స్వామివారికి తిరువీధి సేవ నిర్వహిస్తారు. నృత్యాలు, మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో విహరిస్తారు. కాగా, రెండో రోజైన బుధవారం స్వామివారు కూర్మావతారంలో దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని మేళతాళాల నడుమ మిథిలా స్టేడియం వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం కూర్మావతారంలో ఉన్న స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా జనవరి 9న తెప్పోత్సవం, 10న ఉత్తర ద్వార దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల సందర్భంగా జనవరి 10 వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను అధికారులు నిలిపివేశారు.



# గోవాలో ఏపీ యువకుడి దారుణ హత్య

**హైదరాబాద్, జనవరి 2 తెలుగు వెలుగు:**

న్యూ ఇయర్ వేడుకల వేళ గోవాలో దారుణం జరిగింది. కొత్త సంవత్సరం వేడుకలకు గోవా వెళ్లిన ఆంధ్రప్రదేశ్ యువకుడిని దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. న్యూ ఇయర్ వేడుకల కోసం తాడేపల్లిగూడెం నుంచి ఓ ఎనిమిది మంది యువకులు గోవా వెళ్లారు. డిసెంబర్ 29వ తేదీన అర్ధరాత్రి గోవాలోని ఓ రెస్టారెంట్‌లో 8 మంది దిగారు. 31న అర్ధరాత్రి ఫుడ్ ఆర్డర్ విషయంలో వీరికి.. రెస్టారెంట్ సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఫుడ్ రేట్ల గురించి ప్రశ్నించిన యువకులపై రెస్టారెంట్ నిర్వాహకులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో రవితేజ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా రవితేజ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై రవితేజ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి ప్రణాళికలు

**నిర్మాణం 3.4 లక్షల చెట్లు తొలగించాలని నిర్ణయం**

**353కుటుంబాలను తరలించాల్సిక తప్పదు**

**తిరువనంతపురం, జనవరి 2 తెలుగు వెలుగు:**

శబరిమల సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు వేశారు. అయితే ఆ విమానాశ్రయం కోసం సుమారు 3.4 లక్షల చెట్లను తొలగించాల్సి ఉంటుందని కొట్టాయం జిల్లాశాఖ ఓ నివేదికను తయారు చేసింది. దీని కోసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నివేదికను రూపొందించారు. ఒకవేళ ఎయిర్‌పోర్టు నిర్మిస్తే సుమారు 353 కుటుంబాలను తరలించాల్సి వస్తుందని రిపోర్టులో పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం 3.3 లక్షల రబ్బరు, 2492 టేకు, 2247 వైల్డ్ జాక్, 1131 జాక్‌ఫ్రూట్, 828 మహోగని, 184 మామిడి చెట్లను తొలగించాల్సి ఉంటుంది. చెట్లతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న ఏడు మతపరమైన ప్రదేశాలను మార్చాల్సి వస్తోందని రిపోర్టులో తెలిపారు. శబరిమల గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు ద్వారా 347 కుటుంబాలు నేరుగా నష్టపోనున్నారు. దీంట్లో 238 కుటుంబాలు చెరువెల్లి ఎస్టేట్‌లో పనిచేస్తున్నారు. ఇక్కడే చెరువెల్లి జాతి ఆవు కూడా కనిపిస్తుంది. ఒకవేళ ఎస్టేట్‌ను మార్చేస్తే, అప్పుడు ఆవుల పరిస్థితి దయనీయంగా ఉంటుందని రిపోర్టులో వెల్లడించారు. శబరిమల విమానాశ్రయం కోసం 1039.876 హెక్టార్ల భూమి అవసరం ఉంటుంది. ఆ భూమిని మణిమాల, ఎరుమేలి సౌత్ గ్రామాల నుంచి సేకరించనున్నారు. శబరిమల యాత్రికులు, ఎన్ఆర్ఐలు, పర్యాటకులు, ఇతర ప్రయాణికుల ఉద్దేశంతో కేఎస్ఐడీసీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. శబరిమల ఎయిర్‌పోర్టుతో ట్రావెన్‌కోర్ యాత్రా స్థలాలకు వెళ్లే మార్గాలకు దారి సులువు అవుతుంది. వావరు మసీదు, మారమన్ కన్వెన్షన్, ఎటుమన్నూర్ మహాదేవ ఆలయం లాంటి ప్రదేశాలకు యాక్సిస్ పెరుగుతుంది. స్థానికంగా ఆర్థిక వ్యవస్థ బలపడనున్నది. టూరిస్టుల సంఖ్య పెరగనున్నది. కుమరొక్కం బ్యాక్‌వాటర్స్, మున్నార్ హిల్ స్టేషన్స్, గావి ఫారెస్ట్, టెక్కడీ వైల్డ్‌లైఫ్ సాంక్చరీ, పెరియార్ టైగర్ రిజర్వ్, ఇడుక్కి డ్యామ్‌కు లింకు రోడ్డు ఈజీ అవుతుంది.



# పెరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఓట్లు

## రెండు విడతల్లో 3,41,313 మంది నమోదు

**నిజామాబాద్,జనవరి2తెలుగు వెలుగు:**

ఈ ఏడాది మార్చిలో నిర్వహించనున్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి 2019 ఎన్నికల్లో 1.96 లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోగా.. ఈ సారి రెండు విడతల్లో 3,41,313 మంది ఎన్ రోల్ చేసుకున్నారు. వీరిలో 2,18,060 మంది మేల్ గ్రాడ్యుయేట్స్ ఉండగా, ఫిమేల్ గ్రాడ్యుయేట్లు 1,23,250 మంది, థర్డ్ జెండర్ గ్రాడ్యుయేట్లు ముగ్గురు ఉన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు 25,921 మంది నమోదు చేసుకున్నారు. వీరిలో పురుషులు 16,364 మంది, స్త్రీలు 9,557 మంది ఉన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో ఓటరు నమోదుకు సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6 వరకు అవకాశం కల్పించారు. డిసెంబర్ లో మరో చాన్స్ ఇచ్చారు. కొత్తగా ఏర్పడిన 15 జిల్లాల పరిధిలోని 271 మండలాల్లో ఎన్ రోల్ మెంట్ జరిగింది. ఎమ్మెల్సీ క్యాండిడేట్లుగా పోటీ చేయాలనుకుంటున్న వారు 'మిస్డ్ కాల్' క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రత్యేకంగా టీమ్?లు ఏర్పాటు చేసి.. గ్రాడ్యుయేట్ల నుంచి డిగ్రీ మెమో, ప్రొవిజనల్స్, ఓటరు ఐడీ సేకరించి ఆన్ లైన్ లో అప్లై చేయించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 1,62,464 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 46,409 ఓటర్లు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 67,738 మంది, ఉమ్మడి మెదక్ జిల్లాలో 64,702 మంది నమోదయ్యారు. కొత్త జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా 69,657 మంది ఓటర్లతో కొత్త కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో ఉంది. 2,420 మందితో జయంశంకర్ భూపాలపల్లి జిల్లా(కాటారం, మల్హార్ రావు, మహాదేవ్‌పూర్, పలిమెల, ముత్తారం మండలాలు) చివరి స్థానంలో ఉంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 25,921 మంది టీచర్లు అప్లై చేసుకున్నారు. ఇందులో అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 4,020 మంది ఉండగా, నిజామాబాద్ జిల్లాలో 3,529 మంది, సిద్దిపేట జిల్లాలో 3,052 మంది నమోదు చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అతి తక్కువగా 81 మంది నమోదు చేసుకున్నారు.



# నేడు ఇందిరాపార్కు వద్ద మహా సభ

**హైదరాబాద్, జనవరి 2 తెలుగు వెలుగు:**

కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలకు హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కవిత ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అటకెక్కాయని విమర్శించారు. సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేయడానికి రేపు ఉదయం 11 గంటలకు ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు కవిత తెలిపారు. బీసీ మహాసభ పోస్టర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కవిత ఆవిష్కరించారు.



# మౌలిక వసతుల కోసం మెడికల్ విద్యార్థుల ధర్నా

**కుమ్రంభీం ఆసిఫాబాద్, జనవరి 2 తెలుగు వెలుగు:**

కాంగ్రెస్ పాలనో అన్ని వర్గాల ప్రజల నుంచి నిరసన, ప్రదర్శనలు వ్యక్తమ వుతున్నాయి. తాజాగా ఆసిఫాబాద్‌లోని కళాశాలలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం మెడికల్ కళాశాల విద్యార్థులు ధర్నా చేపట్టారు. యూనిఫామ్‌ని ధరించి కళాశాల ఎదుట బైఠాయించారు. కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు బోధించేందుకు కనీసం అసిస్టెంట్ ప్రొఫెసర్లు కూడా లేని దుస్థితి నెలకొందని మెడికల్ విద్యార్థులు ఆరోపించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు సరైన హాస్టల్ వసతి కూడా లేదని, కనీసం తాగేందుకు మంచినీళ్లు కూడా హాస్టల్‌లో ఏర్పాటు చేయటం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై కళాశాల ప్రిన్సిపాల్ అడిగేందుకు ప్రయత్నిస్తే విద్యార్థుల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. అక్టోబర్‌లో ప్రారంభం కావాల్సిన మెడికల్ కళాశాల తరగతులు డిసెంబర్లో ప్రారంభించి తమ రెండు నెలల కాలం వృథా చేశారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆసిఫాబాద్‌లోని మెడికల్ కళాశాలలో సరిపడా ప్రొఫెసర్లను నియమించాలని, హాస్టల్లో విద్యార్థుల కోసం కనీస వసతులైన కల్పించాలని వారు డిమాండ్ చేశారు.




# రైతుబంధు సాయంపై మీనమేషాలు

### రైతులను తగ్గించేలా కసరత్తు సరికాదు
### కెసిఆర్ హయాంలో రైతులందరికీ న్యాయం
### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల

**నిజామాబాద్,జనవరి2 తెలుగు వెలుగు:**

సంక్రాంతి నుంచి రైతుభరోసా అమలు చేస్తామన్న రేవంత్ సర్కారు మీనమేషాలు లెక్కిస్తూ రైతులను దగా చేసే ప్రయత్నాల్లో ఉందని మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి విమర్శించారు. ఏడాదిగా రైతుబంధును ఆపేసిన కాంగ్రెస్ తీరుపై రైతుల్లో జోరుగా చర్చ జరుగుతున్నదని అన్నారు. రుణమాఫీకి రైతుబంధు డబ్బులను ఉపయోగించి, ఇప్పుడు ఏడాదైనా కాలక్షేపం కబుర్లతో కాలయాపన చేస్తోందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకంలో తీసుకురానున్న మార్పులపై సర్వత్రా ఆందోళన నెలకొన్నదన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినట్లు అందరికీ పెట్టుబడి సాయం ఇవ్వాలని ఆమన డిమాండ్ చేశారు. రైతుబంధు పథకంలో మార్పులకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎవరికి అన్యాయం చేసినా బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు. కుటుంబం యూనిట్‌గా అమలు చేయాలని చూస్తున్నది. అలాగే, ఎన్ని ఎకరాలు ఉన్నా ఐదు లేదా ఏడు ఎకరాలకు మాత్రమే ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. పైగా రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకోవాలని యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నదని అన్నారు. వీటన్నటిపైనా వివరణ ఇవ్వాలన్నారు. కేసీఆర్ హయాంలో ఉమ్మడి జిల్లాలోని 5 లక్షల మందికి పైగా రైతులకు పెట్టుబడి సాయం ఠంచన్‌గా అందేది. రెండు సీజన్లలో కలిపి రూ.వెయ్యి కోట్ల దాకా రైతులకు లబ్ది చేకూరేది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పెట్టుబడి సాయం ఆగిపోయింది. వానకాలంలో ఇవ్వకుండా ఎగ్గొట్టిన రేవంత్ సర్కారు.. యాసంగికి సంబంధించి సంక్రాంతికి ఇస్తామని చెబుతున్నదని మండిపడ్డారు..పసుపు పంట సాగు చేసే వారికి ఏడాది కాలం గడిచి పోతున్నది. 9 నెలల పసుపు పంటను సాగు చేసే వారికి ఏ ప్రాతిపాదికన రైతుభరోసా అందిస్తారో తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.2 లక్షల్లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ సర్కారు నాలుగు విడుతల్లో కలిపి కొంత మంది రైతులను మాత్రమే రుణ విముక్తులను చేసిందని అన్నారు. చాలామందికి ఇప్పటికీ మాఫీ జరగేలదని అన్నారు. దీనిపై కప్పదాటు వ్యయహారం సాగిస్తోందని వేముల మండిపడ్డారు. సగం మందికి మొండిచేయి చూపింది. సాంకేతిక కారణాలను చూపి చాలా మందికి రుణమాఫీ ఎగ్గొట్టారు. కుటుంబంలో ఒకరికే రుణమాఫీ అంటూ సగానికి ఎక్కువ మందిని పక్కకు జరిపింది. తాజాగా రైతుభరోసా పథకం



అమలులోనూ ఇదే అస్తవ్యస్త విధానం కనిపిస్తుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. రెండు పంట సీజన్లలో కలిపి ఏడాదికి రూ.15 వేల చొప్పున సాయం అందాల్సి ఉండగా, ఇప్పటికీ చిల్లి గవ్వా అందలేదని గుర్తు చేశారు. రైతు డిక్లరేషన్ పేరిట అనేక వరాలు కురిపించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. అమలులో మాత్రం విఫలమైందన్నారు.. రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అని చెప్పి కొంత మందికే మాఫీ చేసి చేతులు దులుపుకున్నదన్నారు. రైతుబంధు పథకం అమలు చేయకుండా రైతులను దారుణంగా మోసగించింది. రైతుబంధు కింద ఇస్తున్న రూ.5 వేలను రూ.7,500కు పెంచి రైతుభరోసా పథకం తీసుకొస్తామన్న హామీ ఏడాది దాటినా అమలు కాలేదు. రెండు సీజన్లకు సంబంధించి పెట్టుబడి సాయం ఎగ్గొట్టిన ప్రభుత్వం.. సంక్రాంతి నుంచి ఇస్తామని ప్రకటించింది.రైతుభరోసా విధివిధానాల ఖరారుపై సర్కారు దృష్టి సారించినా అవి ఏమిటో చెప్పడం లేదన్నారు. అందరికీ పెట్టుబడి సాయం ఇస్తారా? లేక కొందరికే ఇస్తారా? అన్నది తేల్చాలన్నారు. ప్రస్తుతం యాసంగి మొదలై రెండు నెలలు గడిచినా రైతుభరోసాపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ఇటీవల శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టింది. రైతుబంధు డబ్బులు ఇవ్వకపోవడాన్ని ఎత్తిచూపింది. రైతుభరోసాపై అన్నదాతల్లో అలుముకున్న అనుమానాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెడిసెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సాంకేతిక అంశాలతో పాటుగా శాస్త్రీయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అయితే రైతుభరోసాను అందరికీ వర్తింపజేయాలని వేముల డిమాండ్ చేశారు.

# చెట్టును ఢీకొట్టిన ఆటో.. 15 మంది కూలీలకు గాయాలు

**మెదక్, జనవరి 2 తెలుగు వెలుగు:**

తప్పించబోయి ఓ ఆటో చెట్టును ఢీ కొట్టడంతో పలువురు కూలీలు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కల వద్ద గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి ఆటో చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న 15 మంది కూలీలకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను నర్సాపూర్ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు

**యాదాద్రి భువనగరి,జనవరి2తెలుగు వెలుగు:**

మన బియ్యానికి విదేశాల్లో గిరాకీ పెరుగుతున్నది. అక్కడి ప్రభుత్వాలు దిగుమతికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. దీంతో యాదాద్రి జిల్లా నుంచి ఫిలిప్పీన్స్ దేశానికి బియ్యం ఎగుమతి కానున్నాయి. ఈ మేరకు బియ్యం పంపించడానికి జిల్లాలోని నాలుగు మిల్లులు అంగీకరించాయి. మిల్లుల నుంచి కాకినాడ పోర్ట్ వరకూ బియ్యాన్ని లారీలో పంపిస్తారు. అక్కడి నుంచి ఫిలిప్పీన్స్‌కు తరలిస్తారు.బియ్యం కోసం గతేడాది ఫిలిప్పీన్స్ దేశం.. సర్కారును సంప్రదించింది. దీంతో ఆ దేశంతో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ అప్పట్లోనే చర్చించారు. బియ్యంలో నూక 5 శాతానికి మించకుండా ఎగుమతి చేయాలని ఆ దేశం కోరడంతో రాష్ట్రం నుంచి లక్ష టన్నుల బియ్యం ఎగుమతికి ప్రభుత్వం ఓకే చెప్పింది. పౌరసరఫరా శాఖ కమిషనర్ డీఎస్ చౌహన్ సమావేశం ఏర్పాటు చేసి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేసే విషయంలో మిల్లర్లతో చర్చలు జరిపారు. జిల్లాలోని కాదంబరీ, యాదాద్రి, మల్లికార్జున, విద్య మిల్లుల్లోని బియ్యాన్ని లారీల ద్వారా కాకినాడ పోర్టు వరకూ తరలిస్తారు. అక్కడి నుంచి ఓడల ద్వారా ఫిలిప్పీన్స్?కు పంపిస్తారు. 10 వేల టన్నులను ఫిలిప్పీన్స్?కు పంపించడానికి ఓకే చెప్పాయి. అయితే సీఎంఆర్‌కు 25 శాతం నూకను ప్రభుత్వం అంగీకరించేది.. ఇప్పుడు 5 శాతం నూకతోనే బియ్యం పంపించాల్సి ఉంటుంది.



# డ్యూటీ విషయంలో ఇద్దరి పోలీసుల మధ్య గొడవ

**సూర్యాపేట, జనవరి 2 తెలుగు వెలుగు:**

పోలీస్ శాఖలో క్రమశిక్షణ కొరవడుతున్నది. వివాహేతర సంబంధాలు, అవినీతి ఆరోపణలు, ఆత్మహత్యల వంటి ఘటనలు వరుసగా చోటుచేసుకుంటుండంతో శాఖ పరువుతీస్తున్నాయి. బుధవారం కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహడ్ పీఎస్‌లో విధుల విషయంలో ఇద్దరు పోలీసులు గొడవపడ్డారు. కానిస్టేబుల్ రవి నాయక్, హొంగార్డు శ్రీనివాసులు మధ్య డ్యూటీ విషయమై ఇటీవల తగాదా జరిగింది. విషయం బయటికి పొక్కడంతో జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ చర్యలు తీసుకున్నారు. వారిద్దరిని వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక హైదరాబాద్ ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ జటావత్ కిరణ్(36) కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యానికి బానిసైన అతడు నిత్యం భార్య, పిల్లలను వేధిస్తున్నాడు. నూతన సంవత్సరం సందర్భంగా నాలుగు రోజులు ముందుగానే లీవ్ పెట్టాడు. బుధవారం ఉదయం కూడా మద్యం తాగి ఇంటికి వచ్చి కుటుంబసభ్యులతో గొడవ పెట్టుకున్నాడు. ఆ తర్వాత ఇంటి నుంచి వారిని బయటకు పంపి తలుపులు వేసుకుని ఉరేసుకున్నాడు. అదేవిధంగా ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన తన భార్యతో సీఐ డానియేల్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని ప్రశాంత్ రెడ్డి అనే వ్యక్తి నల్లగొండ ఎస్పీ రమేశ్ చంద్ర పవార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐని డీజీపీ కార్యాలయానికి ఎటాచ్ చేశారు. జ్యోతి అనే మహిళ నల్లగొండ టాస్క్‌ఫోర్స్‌లో ఎస్సైగా పనిచేస్తున్న తన భర్త మహేందర్ ఎక్సైజ్ కానిస్టేబుల్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుని తమను పట్టించుకోవడం లేదని, తమకు కారుణ్య మరణం ప్రసాదించాలంటూ ఇద్దరు పిల్లలతో కలిసి కలెక్టరేట్ వద్ద ధర్నాకు దిగింది. అదేవిధంగా కామారెడ్డి జిల్లా భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట కానిస్టేబుల్ శ్రితితోపాటు కంప్యూటర్ ఆపరేటర్ గతేడాది డిసెంబర్ 26న చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వారిమధ్య సాన్నిహిత్యమే బలవన్మరణానికి కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నారన్న కారణంతో గతేడాది సెప్టెంబర్‌లో జగిత్యాల జిల్లా రాయికల్ ఎస్సై అశోక్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఇలాంటి ఆరోపణలతోనే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఏఎస్సై కూడా సస్పెండ్ అయ్యారు. ఇలాంటి ఘటనలు వరుసగా బయటపడుతుండటంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే అవినీతి ఆరోపణలు, భూవివాదాలతో పోలీసు శాఖ సతమతం అవుతున్నది.




# తమిళనాడు సరిహద్దు గ్రామాల్లో జల్లికట్టు

## సంక్రాంతికి ముందే మొదలైన సందడి

**చిత్తూరు,జనవరి2తెలుగు వెలుగు:**

తమిళనాడు సంస్కృతి పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ కు పాకుతుంది. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగకు ముందు తమిళరాడెలో జల్లికట్టు పోటీలు నిర్వహిస్తారు. అయితే ప్రతి ఏడాది ఈ పోటీల చుట్టూ వివాదం జరుగుతుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జల్లికట్టు సంబరాలు ప్రారంభం అయ్యాయి. ఈ సంబరాలు నెల రోజుల పాటు రోజుకో గ్రామంలో జరగనున్నాయి. ఈ సంబరాలకు నిర్వాహకులతో పాటు స్థానిక అధికారులు, పోలీసులు, ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు.తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కొత్తశానంబట్లలో పశువుల పండుగ(జల్లికట్టు) నిర్వహించారు. పరిసరాల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పశువులను తీసుకొచ్చారు. వీటికి కొమ్ములు చెలిగి, రంగులు వేసి కొప్పులను తొడిగారు. నాయకులు, సినీనటులు, దేవుళ్ల ఫొటోలతో అలంకరించారు. రంగు కాగితాలు అంటించిన చెక్క పలకలతో పాటు, నగదు, దుస్తుల, విలువైన వస్తు సామగ్రిని కట్టారు. గ్రామ నడివీధిలో పశువులను గుంపులుగా వదిలారు. వేలాది మంది యువకులు అ÷-లలె అవతల నిలబడ్డారు. కోడెగిత్తలను నిలువరించేందుకు పోటీపడ్డారు. చెక్కపలకలను చేజిక్కించుకోవడంలో యువకుల మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. కొందరు కింద పడటంతో పదిమందికిపైగా తీవ్రగాయాలు కాగా.. . మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. చెక్క పలకలను చేజిక్కించుకున్న యువకులు ఉత్సహంగా కేరింతలు కొట్టారు. పశువుల పండగను తిలకించడానికి వచ్చిన వారందరికీ గ్రామస్తులు భోజనం, తాగునీటి సౌకర్యం కల్పించారు...



# ప్రయాగ్ రాజ్‌లో మొదలైన కుంభ ఏర్పాట్లు

### అఖాడాల రాకతో సర్వత్రా సందడి వాతావరణం

**లక్నో,జనవరి2తెలుగు వెలుగు:**

ప్రయాగరాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు సంబంధించి సందడి మొదలయ్యింది.ఈ రోజుల్లో సూర్యోదయానికి ముందే నదిలో స్నానమాచరిస్తారు. స్వాతంత్యానికి ముందు వరకూ అఖాడాలు, నాగ సాధువుల ఆధ్వర్యంలోనే మహా కుంభమేళా జరిగేది..కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆధ్వర్యంలో మహాకుంభమేళా లాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు జరుగుతున్నాయి. అప్పటి నుంచి సాధువుల పాత్ర పరిమితం అయింది. జనవరి 13 భోగి నుంచి ఫిబ్రవరి ఆఖరివారం శివరాత్రి వరకూ ప్రయాగరాజ్ లో జరిగే మహాకుంభమేళాకి దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కుంభమేళాలో సాధువులు, సన్యాసులు, అఘోరాలు, నాగ సాధువులు దర్శనమిస్తారు. వీరంతా ఆధ్యాత్మిక జీవితాన్ని సంపూర్ణం చేసుకునేందుకు భౌతిక ఆనందాలను విడిచిపెట్టి మోక్షాన్ని అన్వేషిస్తూ ఆఖరి శ్వాస వరకూ ఉండిపోతారు. మనదేశంలో ఇలాంటి వారు దాదాపు 50 లక్షల మంది వరకూ ఉన్నారని అంచనా. కుంభమేళా లాంటి అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవాల సమయంలో వీరు ఎక్కువగా కనిపిస్తారు.ప్రయాగ్ రాజ్ లో జరగనున్న మహాకుంభమేళాకి అఖాడాల సందడి మొదలైంది. వీరి ప్రవేశంతో మహాకుంభమేళా వేడుకలో మరింత భక్తిపూర్వకంగా మారింది. ఆచార్య మహామండలేశ్వర స్వామి విశ్వాత్మానంద సరస్వతి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన యాత్ర గజాననుడి సవారీతో ప్రయాణం ప్రారంభించారు. మొదట గజాననుడి సవారీ తర్వాత ఇతర దేవతల సవారీలు కూడా యాత్రలో చూడొచ్చు. అఖాడాలను చూసేందుకు భక్తులు భారీగా తరలిచ్చారు. 20 మందికి పైగా మహా మండలేశ్వరులు, రెండు వందల మందికి పైగా నాగ సన్యాసులు యాత్రలో పాల్గొన్నారు. యాత్ర చేస్తూ మహాకుంభమేళాకి తరలివెళుతున్న అఘోరాల ఆశీర్వాదం కోసం భక్తులు పోటీ పడ్డారు. యాత్రలో పూలతో అలంకరించిన ఈటెలు ఉన్నాయి...వీటిలో 'సూర్య ప్రకాష్' అనే ప్రత్యేక బల్లెం ఉంటుంది..ఇది కేవలం ప్రయాగ్‌రాజ్ మహాకుంభ సమయంలో మాత్రమే అఖాడాలు ఆశ్రమం నుంచి బయటకు తీసుకొస్తారు. కుంభమేళాలో నాగ సాధువులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. వీరి జీవన శైలి మిగిలిన ప్రజల కన్నా పూర్తి భిన్నంగా ఉంటుంది. సనాతన ధర్మాన్ని రక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారు. దుస్తులు, బంధాలను త్యజించి మనసుతో శరీరాన్ని శాసిస్తారు. నిరంతరం ధ్యానంలో ఉంటారు. బ్రహ్మచర్యం పాటిస్తారు. జనావాసాలకు దూరంగా ఉంటారు. అందుకే కుంభమేళా లాంటి ప్రత్యేక సమయాల్లో గుంపులుగా తరలివచ్చే వీరిని చూసేందుకు భక్తులు పోటీపడతారు. నాగసాధువులు తమ ప్రతిజ్ఞలో భాగంగా కనీసం 12 సంవత్సరాలకు ఒకసారి కుంభమేళాలను సందర్శించాల్సి ఉంటుంది. కుంభమేళా లాంటి ఆధ్యాత్మిక ఉత్సవాల్లో సాధువులు భారీగా పాల్గొనేలా చేయడంలో అఖాడాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. సాధు సంస్థలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు, సనాతన జీవన విధానాన్ని రక్షించేందుకు ఆదిశంకరాచార్యులు ఎనిమిదో శతాబ్దంలో అఖాడాలను స్థాపించారు. ఇప్పుడు కుంభమేళాలో ఎక్కువమంది సాధువులు పాల్గొనేలా చేయడంలోనూ అఖాడాలదే కీలకపాత్ర.



# ఏపీ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర

**అమరావతి, జనవరి 2 తెలుగు వెలుగు:**

ఏపీ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం మంత్రివర్గ సమావేశం రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా14 అంశాలపై చర్చ జరుగగా అన్నింటికీ ఆమోదం వ్యక్తం చేసింది. ముఖ్యంగా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహకాల బోర్డు తెలిపిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెట్టుబడుల వల్ల 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముందని వెల్లడించింది . అమరావతిలో రూ. 2,733 కోట్ల పనులకు, రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ నిర్మాణానికి, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. నంద్యాల, కడప, కర్నూల్ జిల్లాలో పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు.. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసే 500 పీబీజీ ప్లాంట్లకు మంత్రివర్గం ఓకే చెప్పింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. సీఆర్‌డీఏ 44వ సమావేశంలో తీసుకున్న రెండు పనులకు మంత్రివర్గం ఆమోదించింది. మున్సిపల్ చట్టసవరణ ఆర్డినెన్స్‌కు, భవన నిర్మాణాలు, లేఔట్ల అనుమతుల జారీ అధికారాన్ని మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్టసవరణకు అనుమతి ఇచ్చింది. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటు పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఉన్న 50 పడకల ఈఎస్ఐ ఆస్పత్రిని వంద పడకలు, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి ఏపీ కేబినెట్ సమ్మతించింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు, రామ్మోహన్, నారా లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# 132 గంటలు రద్దీ వల్ల రోడ్లపైనే వాహనాలు

**న్యూఢిల్లీ, జనవరి 2 తెలుగు వెలుగు:**

మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్‌తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. ఇప్పుడు ట్రాఫిక్ జామ్ పరంగా ఆసియాలోనే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు మొదటిస్థానంలో నిలిచింది. టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2023 ప్రకారం.. ఆసియాలోనే అత్యంత రద్దీగా ఉండే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు తొలి స్థానంలో నిలిచింది. ఇక్కడ పీక్ అవర్స్‌లో కేవలం 10 కిలోమీటర్ల దూరానికే ఏకంగా 28 నిమిషాల 10 సెకన్ల సమయం పడుతుంది. అంటే ఈ టెక్‌హబ్‌లోని నివాసితులు ఏటా దాదాపు 132 గంటలపాటు ట్రాఫిక్ జామ్‌లోనే చిక్కుకుపోతారు. అందుకు కారణంగా బెంగళూరులో రద్దీకి తోడు నగరం వేగంగా విస్తరిస్తుండటమే. దక్షిణ, ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా బెంగళూరుకే వెళ్తుంటారు. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ అక్కడే నివసిస్తుంటారు. దీంతో పట్టణం కూడా బాగా విస్తరిస్తోంది. మరోవైపు ఈ సిలికాన్ సిటీలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం రావడం లేదు. నగర రోడ్లలో ప్రయాణం నరకయాతంగా మారిపోయింది. ఇక పీక్స్ అవర్స్, హాలిడేస్‌లో ట్రాఫిక్‌ను తప్పించుకోవడం పెద్ద టాస్క్‌గా మారింది. ఇక ఈ జాబితాలో బెంగళూరు తర్వాత పూణె రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ 10 కిలోమీటర్ల దూరానికి 27 నిమిషాల 50 సెకన్ల సమయం పడుతోంది. ఆ తర్వాత ఫిలిప్పీన్స్‌లోని మనీలా (27 నిమిషాల 20 సెకన్లు) , తైవాన్‌లోని తైచుంగ్ (26 నిమిషాల 50 సెకన్లు), జపాన్‌లోని సప్పోరో (26 నిమిషాల 50 సెకన్లు), తైవాన్‌లోని (26 నిమిషాలు), జపాన్‌లోని నగోయా (24 నిమిషాల 20 సెకన్లు), ఇండొనేషియాలోని జకార్తా (23 నిమిషాల 20 సెకన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. టామ్‌టామ్ ట్రాఫిక్ సూచిక 6 ఖండాల్లోని 55 దేశాల్లో ఉన్న 387 నగరాల మీద రీసెర్చ్ చేసి నివేదిక విడుదల చేసింది. నగరాల్లో సగటు ప్రయాణ సమయం, ఇంధన ఖర్చులతోపాటు మరికొన్ని అంశాలను ఆధారంగా చేసుకొని నివేదికను సిద్ధం చేసింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే యూకేలోని లండన్ అత్యంత నెమ్మదిగా వాహనాలు కదిలే నగరంగా నిలిచింది. ఇక్కడ సగటున 10 కిలోమీటర్ల దూరానికి 37 నిమిషాల 20 సెకన్ల సమయం పడుతుంది.



# అన్ని వర్గాలను మోసం చేసిన చంద్రబాబునాయుడు

## వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

**అమరావతి, జనవరి 2 తెలుగు వెలుగు:**




ఏపీలో ఏడు నెలల చంద్రబాబు పాలన ప్రజలను ఏడిపించే పాలనగా కొనసాగిందని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపించారు. విశాఖలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో చంద్రబాబు ప్రజలకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో 2024 వెన్నుపోటు నామ సంవత్సరంగా మిగులుపోతుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఎద్దేవా చేశారు. 50 శాతానికి పైగా ఉన్న మహిళలను నట్టేట ముంచారని అన్నారు. దేశంలోనే ముఖ్యమంత్రుల్లో అత్యంత సంపన్నుడి జాబితాలో ప్రథమ స్థానంలో ఉన్న చంద్రబాబు పాలనలో మాత్రం వెనుకంజలో ఉన్నారని విమర్శించారు. కూటమి నాయకుల మోసాలకు రాష్ట్ర ప్రజలు బలయ్యారని వెల్లడించారు. ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీలు రాష్ట్రంలో ఏ మేరకు అమలవుతున్నాయో చర్చకు తాను సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గజని పాలన కొనసాగుతుందని, నారావారి నరక పాలన చూస్తున్నారని ఆరోపించారు. తల్లికి వందనం, అమ్మ ఒడి, ఫ్రీ బస్సు, ఫీజు రియింబర్స్‌మెంట్ ఇచ్చారా అని ప్రశ్నించారు.

# వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల రాజకీయం

## పోటాపోటీగా ఆప్, బిజెపిల పోస్టర్ల యుద్ధం

**న్యూఢిల్లీ,జనవరి2తెలుగు వెలుగు:**

అసెంబ్లీ ఎన్నికల వేళ.. దేశ రాజధాని దిల్లీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆమ్‌ఆద్మీపార్టీ, భాజపా పోటీపడి వినూత్న ప్రచారం చేస్తున్నాయి. ఒకరి లోపాలను మరొకరు ఎత్తిచూపుతూ, హామీల వర్షం కురిపిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాజపా విడుదల చేసిన పోస్టర్‌కు ఆప్ తనదైనశైలిలో కౌంటర్ ఇచ్చింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్ ఒకే అడ్రస్‌లో వందల సంఖ్యలో బోగస్ ఓట్లు చేర్చారని భాజపా ఎక్స్ వేదికగా ఆరోపించింది. ఇంటి యజమానికి తెలియకుండా నకిలీ ఓటర్లను రిజిస్టర్ చేస్తున్నారని దుయ్యబట్టింది. ఇది కేజ్రీవాల్ కొత్త గేమ్ అంటూ తీవ్ర విమర్శలు చేసింది. ఆప్‌నకు నకిలీ ఓటర్లపై ప్రేమ అనే అర్థం వచ్చేలా ఒక పోస్టర్‌ను షేర్ చేసింది. దీనికి ఆప్ కౌంటర్ ఇచ్చింది. ఆ విమర్శను తిప్పి కొడుతూ 'గోట్' (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్) అంటూ కేజ్రీవాల్ ఉన్న ఒక పోస్టర్ వీడియోను పంచుకుంది. ఇదిలాఉంటే.. దిల్లీలో ఓటర్లకు భాజపా నగదు పంపిణీ చేస్తోందని ఆమ్‌ఆద్మీ పార్టీ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈమేరకు అరవింద్ కేజ్రీవాల్ ఆరెస్సెస్ అధ్యక్షుడు మోహన్ భాగవత్‌కు లేఖ రాశారు. కమలం పార్టీ చేస్తున్న తప్పిదాలను ఆరెస్సెస్ ఆమోదిస్తుందా? అని అందులో ప్రశ్నించారు. ఈ లేఖపై భాజపా స్పందిస్తూ.. ఇలా మీడియా దృష్టిని ఆకర్షించడం కోసం ఆరెస్సెస్ అధ్యక్షుడికి లేఖ రాయడానికి బదులు ఆ సంస్థ నుంచి సేవా స్ఫూర్తిని నేర్చుకోవాలని కేజ్రీవాల్‌కు హితవు పలికింది. దేశ రాజకీయాల్లోనే ఆప్ అవిశ్వసనీయ పార్టీకి ఉదాహరణ అని, దీనిని ప్రజలు అర్థం చేసుకున్నారని భాజపా అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది ఎదురుదాడి చేశారు. అబద్ధాలు చెప్పడం మానుకోవడానికి నూతన సంవత్సరం రోజున కేజ్రీవాల్ తీర్మానించుకోవాలని దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ కేజ్రీవాల్‌కు మరో లేఖ రాశారు.



# మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

**రాజన్న సిరిసిల్ల, జనవరి 2 తెలుగు వెలుగు:**



అమ్మాయికి న్యూ ఇయర్ విషెస్ చెప్పాడమే ఆ విద్యార్థి పాలిట శాపమైంది. ఎంతో ఉత్సాహంగా తన క్లాస్‌మేట్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో ఆగ్రహించిన బాలిక కుటుంబ సభ్యులు సదరు విద్యార్థిపై దాడి చేశారు. దీంతో మనస్థాపం చెందిన విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాదకర సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంభీరావు పేట మండలం భీముని మల్లారెడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. శివకిశోర్ అనే10వ తరగతి విద్యార్థి న్యూ ఇయర్(బుధవారం) సందర్భంగా తన క్లాస్‌మేట్ అమ్మాయికి విషెస్ చెప్పాడు. కాగా, మా అమ్మాయికి విషెస్ చెప్తావా అని బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు శివకిశోర్‌పై దాడి చేశారు. మనస్థాపానికి గురైన శివ కిశోర్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్య విషయం తెలుసుకొని అమ్మాయి కుటుంబ సభ్యులు, బంధువులు పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేత

## సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులపై హైకోర్టు ఆగ్రహం

**అమరావతి,జనవరి2తెలుగు వెలుగు:**

రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. నిందితుడు సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా అని వ్యాఖ్యానించింది. ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. పిటిషనర్‌కు పూర్వ నేర చరిత్ర ఉందని పోలీసులు కోర్టుకు తెలిపారు. అనుచిత పోస్టుల వ్యవహారంలో నమోదైన 2 కేసుల్లో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలైందని చెప్పారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యవహారంలో బోరుగడ్డ అనిల్‌పై అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయన బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసుకోగా.. తాజాగా గురువారం హైకోర్టు కొట్టివేసింది. వైకాపా అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో బోరుగడ్డ అనిల్ అరాచకానికి హద్దే లేకుండా పోయింది. పోలీసులు సైతం అతనివైపు చూడాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాడు. గుంటూరు నగరానికి చెందిన అనిల్.. కేంద్రమంత్రిగా పని చేసిన రాందాస్ అఠావలె అనుచరుడిగా చెప్పుకొంటూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా చలామణి అయ్యాడు. జగన్‌ను అన్నా అని సంబోధిస్తూ తానూ పులివెందులకు చెందినవాడినేనంటూ వైకాపాతో అంటకాగాడు. జగన్‌కు తొత్తుగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలు, ప్రతిపక్షనేతలపై సభ్యసమాజం తలదించుకునేలా సామాజిక మాధ్యమాలు, టీవీ డిబేట్‌లలో ఇష్టానుసారం దూషణలు చేశాడు. వైకాపా ఐదేళ్ల పాలనలో జగన్‌కు వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడినా వారిపై అసభ్యకర పదజాలంతో విరుచుకుపడేవాడు. జగన్‌ను వ్యతిరేకిస్తూ మాట్లాడితే చంపేస్తానంటూ బెదిరింపులకు దిగేవాడు. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ప్రతిపక్షాలకు చెందిన మహిళల గురించి అసభ్యకరంగా మాట్లాడి దూషించేవాడు. అప్పట్లో జగన్ పేరు చెప్పి గుంటూరు నగరంలో దందాలు, దౌర్జన్యాలతో హల్‌చల్ చేశాడు. నాడు అధికార పార్టీ వైకాపా అండదండలు ఉండటంతో ఇష్టారాజ్యంగా చెలరేగిపోయాడు. జగన్ పేరు చెబుతుండటంతో పోలీసుల అతని వైపు కన్నెత్తి చూడలేదు.




# ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళనలు

**సూర్యాపేట, జనవరి 2 తెలుగు వెలుగు:**

సూర్యాపేట జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతమవుతున్నాయి. మోతె మండలం రావిపహాడ్‌లో ఎన్‌ఎంకె బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ చేపడుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీపై స్థానికులు కొద్దిరోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ యజమానులు ఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజా సంఘాలు ఆందోళనలు తీవ్రతరం చేశాయి. బుధవారం రావిపహాడ్‌లోని ఇథనాల్ ఫ్యాక్టరీ ఎదుట వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఇథనాల్ పరిశ్రమను మూసివేయాలంటూ నినాదాలు చేశారు. ఆందోళనల నేపథ్యంలో ఇథనాల్ పరిశ్రమ ఎదుట భారీగా పోలీసులను మోహరించారు. ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఫ్యాక్టరీని నెలకొల్పితే అడ్డుకుంటామని ఆందోళన కారులు హెచ్చరించారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ చేశారు.






## త్రిబాణధారి బార్బరిక్‌తో ప్రేక్షకుల ముందుకు సత్యరాజ్

టాలీవుడ్ డైరెక్టర్ మారుతి కాంపౌండ్ నుంచి మైథలాజికల్ కాన్సెప్ట్‌తో వస్తోన్న చిత్రం త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో సత్యరాజ్ లీడ్ రోల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం నుంచి తాజాగా సత్యరాజ్ పాత్ర లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. సత్యరాజ్ ఈ చిత్రంలో డ్యాక్టర్ శ్యామ్ కథు పాత్రలో నటిస్తున్నాడు. బార్బారిక్ ప్రపంచంలో సత్యరాజ్ పాత్ర కీలకంగా సాగనున్నట్టు పోస్టర్‌తో తెలియజేశాడు డైరెక్టర్. ఈ మూవీ టీజర్‌ను జనవరి 3న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. రామాయణ, మహాభారతాల పాత్రలను తీసుకుని ఇప్పటికే చాలా సినిమాలు రాగా.. తాజాగా ఇదే జోనర్‌లో భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరిక్ కథ ఆధారంగా ఈ సినిమా వస్తుంది. ఎవరు తాతా ఇతను..? అని చిన్నారి అడుగగా.. ప్రపంచం గుర్తించని గొప్ప యోధుడమ్మా.. భీష్ముడా తాతా..? హహ కాదమ్మా.. అంటూ సాగే డైలాగ్స్‌తో మాధవా.. వెయ్యేనుగుల బలశాలి భీముడికి మనవడిని. ఘటోత్కచుడుకు కుమారుడిని అంటూ బార్బరిక్ పాత్రను ఎలివేట్ చేసే ఇంట్రడక్షన్ వీడియో స్టన్నింగ్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిధాలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీలో వశిష్ఠ ఎన్ సింహా, సంచి రాయ్, సత్యం రాజేశ్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్ట రాజేంద్ర, ఉదయ భాను ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# బాలయ్య కొత్త పాట రిలీజ్

సింహా సినిమాలో దబిడి దిబిడే అంటూ నందమూరి బాలకృష్ణ చెప్పే డైలాగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడిదే డైలాగ్‌ను పాటగా మార్చేసి ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109 తెరకెక్కుతున్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్‌ను ఇవాళ సాయంత్రం 5:16 గంటలకు లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సాంగ్ లుక్ విడుదల చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా స్టైలిష్ మాస్ డ్యాన్స్ ఉండబోతున్నట్టు లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా టెక్సాస్‌లోని డల్లాస్‌లో జనవరి 4నలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనున్న విషయం తెలిసిందే.



## లవ్ స్టోరీని రివీల్ చేసిన క్రీర్తిసురేష్



'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్. తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే తన చిన్ననాటి మిత్రుడు ఆంటోనీ తట్టిల్ ను కీర్తి ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గత నెల గోవాలో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఆంటోనీతో తన ప్రేమబంధాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది కీర్తి సురేశ్. 12వ తరగతి చదువుతున్నప్పుడే తాను ఆంటోనీతో ప్రేమలో పడినట్లు చెప్పుకొచ్చింది. తన కంటే ఆంటోనీ ఏడేళ్లు పెద్ద అని.. 15 ఏళ్ల నుంచి ఇద్దరం ప్రేమించుకుంటున్నట్లు తెలిపింది. తొలిసారి 2010లో ఆంటోనీ తనకు ప్రపోజ్ చేసినట్లు చెప్పుకొచ్చింది. 2016 నుంచి ఇద్దరి బంధం మరింత బలపడిందని.. తనకు ఆంటోనీ ప్రామిస్ రింగ్‌ను బహుమతిగా ఇచ్చినట్లు తెలిపింది. పెళ్లి చేసుకునే వరకూ ఆ రింగ్‌ను తీసేయలేదని చెప్పింది. తాను నటించిన సినిమాల్లో కూడా ఆ రింగ్‌ను గమనించొచ్చని పేర్కొంది. 'మేమిద్దరం వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచడానికే ఇష్టపడతాం. ఎన్నో సంవత్సరాలుగా ప్రేమలో ఉన్నా.. పెళ్లి ఫిక్స్ అయ్యే వరకూ మా ప్రేమ విషయం సీక్రెట్‌గానే ఉంచాలని నిర్ణయించుకున్నాం. నేను ఆంటోనీతో ప్రేమలో ఉన్నట్లు నా స్నేహితులు, ఇండస్ట్రీలో కొంతమందికి మాత్రే తెలుసు. సమంత, విజయ్, అట్లీ, ప్రియా, ప్రియదర్శన్ వంటి వారికి మాత్రమే మా ప్రేమ గురించి తెలుసు. 2017లో మేమిద్దరం మొదటిసారి విదేశాలకు కలిసి వెళ్లాం. 2022లో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చాం. 2024 డిసెంబర్‌లో ఒక్కటయ్యాం. ఆంటోనీ నా కెరీర్‌కు చాలా సపోర్ట్ ఇస్తాడు. తను నా జీవితంలోకి రావడం నిజంగా నా అదృష్టం' అని తన ప్రేమ కథను వివరించింది ఈ మహానటి.

## పెళ్లి చేసుకున్న బుట్ట బొమ్మ సింగర్

బుట్ట బొమ్మ సాంగ్ ఫేం బాలీవుడ్ సింగర్ అర్మాన్ మాలిక్ పెళ్లి బంధంలోకి అడుగుపెట్టాడు. తన చిరకాల స్నేహితురాలు ఇన్‌ఫ్లుయెన్సర్ ఆష్నా ష్రాఫ్‌ను వివాహం చేసుకున్నాడు. అర్మాన్ మాలిక్ ఆగస్ట్ 2023లో ఆష్నా ష్రాఫ్‌కి ప్రపోజ్ చేశాడు. దీంతో ఆగష్టులోనే ఈ జంట నిశ్చితార్థం జరిగింది. అయితే తాజాగా ఈ జంట పెళ్లి చేసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కాగా వీరి పెళ్లికి సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు అర్మాన్. ఈ పోస్ట్‌కి 'నువ్వు నా ఇల్లు' అంటూ రాసుకొచ్చాడు. అల్లు అర్జున్ నటించిన అలా వైకుంఠపురంలో సినిమాలో బుట్ట బొమ్మ సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా పాపులర్ అయ్యాడు అర్మాన్. ఇదే కాకుండా వరుణ్ తేజ్ నటించిన తొలిప్రేమ, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా తదితర సినిమాలలో పాటలు పాడాడు ఈ బాలీవుడ్ సింగర్.



## రెండు తేదీలపై అజిత్ కుమార్ టీం ఫోకస్..

### విదాముయార్చి ఏ డేట్‌కు రిలీజయ్యేనో..?

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ వరుస సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్టుల్లో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి. ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం పొంగళ్ కానుకగా రాబోతుందంటూ వార్తలు వచ్చినా పుకార్లుగానే మిగిలిపోయాయి. వరుస సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్టుల్లో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి. ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ సినిమా విడుదల తేదీపై ఏదో ఒక న్యూస్ నెట్టింట హల్ చల్ చేస్తున్నా మేకర్స్ నుంచి మాత్రం అధికారిక ప్రకటన బయటకు రావడం లేదు. ఈ చిత్రం పొంగళ్ కానుకగా రాబోతుందంటూ వార్తలు వచ్చినా పుకార్లుగానే మిగిలిపోయాయి. తాజాగా విదాముయార్చి రిలీజ్‌పై ఆసక్తికర న్యూస్ ఒకటి సోషల్ మీడియాలో రౌండప్ చేస్తోంది. మేకర్స్ ఈ చిత్రానికి రెండు విడుదల తేదీలను పరిశీలిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. తాజా వార్తల ప్రకారం ఈ మూవీని జనవరి 31న కానీ లేదా ఫిబ్రవరి 7న కానీ విడుదల చేయాలనుకుంటున్నారని ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. మరి మేకర్స్ ఈ రెండింటిలో ఏదో ఒక డేట్‌ను ఫైనల్ చేస్తారా..? లేదంటే మరో తేదీని ప్రకటిస్తారా..? అనేది తెలియాల్సి ఉంది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా కీలక పాత్రలో నటిస్తుండగా.. రెజీనా కసాండ్రా మరో కీ రోల్ పోషిస్తోంది. ఇప్పటికే విదాముయార్చి నుంచి షేర్ చేసిన పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో ఆరవ్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. అజిత్ కుమార్ దీంతోపాటు అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో ఏకే 63 కూడా చేస్తున్నాడని తెలిసిందే. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది.

## సెన్సార్ పూర్తి చేసుకున్న గేమ్ ఛేంజర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నటిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ మూవీ గేమ్ ఛేంజర్. తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ఈ సినిమాను దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాడు. ఆర్‌ఆర్‌ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ మూవీ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అభిమానుల ఎదురుచూపులకు బ్రేక్ చేస్తూ.. జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 8 రోజులు కూడా లేకపోవడంతో తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది ఈ చిత్రం. పొలిటికల్ థ్రిల్లర్‌గా రానున్న ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. రన్ టైం విషయానికి వస్తే.. 165.30 నిమిషాల (2:45 గంటలు) రన్‌టైమ్‌తో ఈ సినిమా అలరించడానికి సిద్ధమైంది. మరోవైపు ఈరోజు సాయంత్రం 5 గంటలకు ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు మేకర్స్. ఈ సినిమాలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించబోతున్నాడు. రామ్‌నందన్ అనే యువ ఐఏఎస్ అధికారిగా కనిపించడంతో పాటు, తండ్రి అప్పన్న పాత్రనూ ఆయనే చేశారు. కియరా అద్వాని, అంజలి, సముద్రఖని, సునీల్, శ్రీకాంత్, నాజర్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




## ధనుష్ కొత్త సినిమా ఫస్ట్ లుక్ విడుదల



గతేడాది 'కెప్టెన్ మిల్లర్', 'రాయన్' వంటి సినిమాలతో సూపర్ హిట్‌లను అందుకున్నాడు ధనుష్. రాయన్ సినిమాతో అయితే మెగఫోన్ పట్టి మరోసారి దర్శకుడిగా నిరుపించుకున్నాడు. అయితే ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఇడ్లీ కడై (ఇడ్లీ కొట్టు)'. ఈ చిత్రంలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను డాన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నిత్యమీనన్ కథానాయికగా నటిస్తుంది. అయితే న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. గ్రామీణ నేపథ్యంలో తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాను సమ్మర్ కానుకగా.. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సినిమాతో పాటు ఇళయరాజా బయోపిక్, శేఖర్ కమ్ముల కుబేరా సినిమాలో నటిస్తున్నాడు ధనుష్.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690